

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





శనివారం 25 జనవరి 2025 పేజీలు 10

## సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దు

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సామాన్య ప్రజల సొంతింటి కలను నిజం చేయడం కోసం ఏర్పడ్డ హౌసింగ్ బోర్డు రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థగా మారి మోసపూరితంగా భూములను అమ్మడం పట్ల ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ మండలి మోసపూరిత వైఖరిని ఎండగడుతూ రోడ్డులో పోతున్న ప్లాట్ల వేలం ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వేలం పాట ను అడ్డుకుంటామని ప్రకటించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులను పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఉదయం ఆరుగంటల నుంచి పెద్దయెత్తున పోలీసులను మోహరించి ఎక్కడిక్కడ హౌస్ అరెస్ట్ చేశారు. అయినప్పటికీ వందలాదిగా నాయకులు కార్యకర్తలు ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు నివాసానికి తరలివచ్చారు. దీంతో పోలీసులు ఇంటికి నలువైపులా బారికేడ్లను ఏర్పాటు చేసి నాయకులు కార్యకర్తలను నియంత్రించేందుకు ప్రయత్నించారు. కూకట్పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు నాలుగు పోలీసుస్టేషన్ల సిబ్బందిని మొహరించి వేలం పాట కు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దని సూచించారు. మిగతా 2లో

## సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి..?

- సమస్యల వలయంలో హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లు
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న నాయకత్వ లోపం
- సమస్యలు పట్టించుకోని అధికారులు
- నాయకులకు చెప్పుకుందామంటే ఒకరిపై ఒకరు నెట్టుకోవడమే సరిపోయింది..!
- స్థానిక ప్రజలకు తప్పని తిప్పలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో ప్రజలకు వింత అనుభవాలు ఎదురవుతున్నాయి. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలన్నది. ఒకవైపు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుండగా, స్థానికంగా ఎమ్మెల్యే మాత్రం బీఆర్ఎస్ పార్టీ, మరోవైపు స్థానిక కార్పొరేటర్లేమో బీజేపీ పార్టీ కావడంతో సమస్యలు ఎవరికి మొరపెట్టుకున్నా ఒకరిపై ఒకరు నెట్టివేసుకోడమే సరిపోతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో నాయకత్వ లోపాలు బయటపడుతున్నాయి. పార్టీల పంచాయతీ అలా ఉంటే, ఆయా డివిజన్లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మిగతా 2లో

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, మేజర్న్యూస్ :రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. కాప్రా సర్కిల్ మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్లో మల్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు... మిగతా 2లో

## ఏ క్షణం ఏ ప్రమాదం సంభవిస్తుందో!

- అమీర్ పేట డివిజన్లో నివాసాల మధ్య గ్యాస్ గోదాం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న నివాసితులు
- గోదాం తరలించాలని కోరుతూ సనత్ నగర్ ఎమ్మెల్యే తలసానికి వినతి





అమీర్ పేట,మేజర్ న్యూస్: ఇంట్లో గ్యాస్ సిలిండర్ విషయంలోనే ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు.ఏ మాత్రం గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనిపించిన అప్రమత్తమై ప్రమాద నివారణకు చర్యలు చేపడతారు. ఎందుకంటే గ్యాస్ సిలిండర్ పేలితే పెను ప్రమాదమే సంభవిస్తుంది. పరిసరాల్లో విధ్వంసం జరుగుతుంది.పేలుడు జరిగిన ప్రదేశంలో ఎవరైనా ఉంటే ఆ పేలుడు ధాటికి ప్రాణాలను కూడా కోల్పోయే అవకాశం ఉంటుంది.అందుకే గ్యాస్ సిలిండర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం,అధికారులు సూచిస్తారు.అలాంటిది ఏకంగా నివాసాల మధ్య గ్యాస్ సిలిండర్ల గోదాం ఉంటే అక్కడి నివాసితుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.ఇటువంటి పరిస్థితిని గత కొద్ది సంవత్సరాలుగా అమీర్ పేట డివిజన్ లోని రేణుకానగర్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్నారు.

జనవరి 21న గోదాం సమీపంలో మంటలు...జనవరి 21న రేణుకానగర్ లోని గ్యాస్ గోదాం సమీపంలో మంటలు చెలరేగాయి. అది గమనించిన నివాసితులు ఆందోళనకు గురయ్యారు.ఏ క్షణం ఏ ప్రమాదం వచ్చి పడుతుందోనని గాబరా పడ్డారు.అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. మిగతా 2లో

# ఏ క్షణం ఏ ప్రమాదం సంభవిస్తుందో!

**మొదటిపేజీ తరువాయి...** దీంతో నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు.అయితే భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కావద్దంటే గ్యాస్ సిలిండర్ల గోదామును కాలనీ నుంచి తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

వాహనాల రాకపోకలతో ఇబ్బంది..

కాలనీలోని గ్యాస్ గోదాంకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహనాల రాకపోకలు సాగుతుంటాయి.వాటి కారణంగా నివాసితులు ఇబ్బందులు పడుతున్నట్లుగా చెబుతున్నారు.భారీ వాహనాలు వచ్చినప్పుడు మరింత సమస్యత్మకంగా ఉంటుందని అంటున్నారు.అది మాత్రమే కాక డెలివరీ ల కోసం సిలిండర్లు తీసుకెళ్లేందుకు వచ్చే ఆటోలు శబ్ద కాలుష్యానికి,వాహనాల రాకపోకల ఇబ్బందులకు కారణమవుతున్నట్లు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యేకు ఫిర్యాదు...

ఆది మాలిక్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ గోదాంని రేణుకానగర్ కాలనీ నివాసాల మధ్య నుంచి తరలించాలని కోరుతూ కాలనీవాసులు మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు.తమ సమస్యను ఆయనతో మొరపెట్టుకున్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకుడు హనుమంత రావు,సంతోష్,బలరాం,కాలనీ ప్రతినిధులు లాహెూర్ సింగ్,నాగేందర్,శ్రీనివాస్,యాదగిరి, ప్రసాద్,శేఖర్,వెంకటేశ్వర రావు,నగేష్ తదితరులున్నారు. గోదాం తరలించే విధంగా చూస్తాను : ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాలనీవాసుల వినతిపై స్పందిస్తూ గ్యాస్ గోదాం సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్కడి నుంచి తరలించే విధంగా చూస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీనిచ్చారు.

# సామాన్య ప్రజలు హౌసింగ్ బోర్డు చేతిలో మోసపోవద్దు

**మొదటిపేజీ తరువాయి...** ఏకంగా హుడా మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డుగా చూపిన కెపిహెచ్బి 15 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను, 200 ఫీట్ల రోడ్డుగా చూపిన 7 వ ఫేస్ లోని ఖాళీ స్థలాలను మోసపూరితంగా 80 అడుగుల రోడ్డుగా చూపుతూ రోడ్డు స్థలాలను అమ్మకానికి పెట్టడం హౌసింగ్ బోర్డు అధికారుల నీతి మాలిన చర్యకు నిదర్శనమన్నారు. గడిచిన ఐదు రోజులుగా రోడ్డు స్థలాలను వేలం వేయొద్దని, సామాన్య ప్రజలను మోసం చేయొద్దని హౌసింగ్ బోర్డు అధికారులను కోరినప్పటికీ పట్టించుకోకపోవడంతో వేలాన్ని అడ్డుకుంటామని ప్రకటించినట్లు తెలిపారు. 80 ఫీట్ల రోడ్డుగా నమ్మించి అమ్ముతున్న ఖాళీ స్థలాలను కొనుగోలు చేసిన వారు రోడ్డు విస్తరణతో ప్లాట్లను కోల్పోతారని అప్పుడు జిహెచ్ఎంసి ద్వారా నష్టపరిహారం ఇప్పించాలని రోడ్డు ఎక్కుతారని ఇవ్వని ముందస్తుగా గ్రహించి హౌసింగ్ బోర్డు అధికారులు రోడ్డులో పోయే ప్లాట్లను వేలం నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా జీవో నంబర్ 6 ప్రకారం వంద గజాల లోపు స్థలాల్ని పక్క ఇంటివారికి లేదా పక్కనే ఉన్న ప్లాట్ల యజమానులకు మార్కెట్ వాల్యూ ప్రకారం కేటాయించాల్సి ఉన్నప్పటికీ వేలానికి పెట్టడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ భూములను అమ్మితే అన్ని సక్రమంగా ఉంటాయని సామాన్య ప్రజలు నమ్మకంతో కొంటారని అయితే హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రోడ్డులో ప్లాట్ పోతే కొన్నవారికి రోడ్డు నిర్మాణం చేస్తున్న సంస్థ జిహెచ్ఎంసి నష్టపరిహారంగా టీడిఆర్ (ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్) ఇస్తుందని చెపుతున్న హౌసింగ్ బోర్డు అధికారులు అదే టీడీఆర్ ను వారే తీసుకోవచ్చుకదా అని ప్రశ్నిస్తే మాత్రం సమాధానం చెప్పడం లేదని అన్నారు. టీడీఆర్ గృహ నిర్మాణ సంస్థ అయిన హౌసింగ్ బోర్డుకు ఎక్కువగా ఉపయోగపడుతుందని, సామాన్యులకు పావు వంతు కూడా ఉపయోగం ఉండదని తెలిపారు. ప్రజాస్వామ్యయుతంగా నిబంధనల మేరకు హౌసింగ్ బోర్డు స్థలాల వేలంలో పాల్గొనేందుకు బ్యాంకు ద్వారా డిడి తీసుకునప్పటికీ అనుమతించకపోవడం ప్రభుత్వ అడ్డగోలు విధానాలకు అద్దం పడుతుంది. పోలీసులు కూడా పరిధి దాటి వ్యవహరిస్తున్నారనీ, చట్టప్రకారం వేలం పాట లో పాల్గొనే హక్కు ఉన్నప్పటికీ అనుమతించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా హౌసింగ్ బోర్డు అధికారులు తమ తప్పును తెలుసుకొని వెంటనే రోడ్డు స్థలాల వేలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి..?





**మొదటిపేజీ తరువాయి...** దీంతో ప్రజలు ఎవరికి చెప్పాలో తెలియక తలలుపట్టుకుంటున్నారు.

మా చేతుల్లో ఏమీ లేదు..!

హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలో గెలుపొందిన కార్పొరేటర్లు బీజేపీ పార్టీ కావడంతో సమస్యలు వారికి వివరించేందుకు వెళ్లిన కొంతమంది ప్రజలకు వారు చెప్పిన సమాధానం మా చేతుల్లో ఏమీ లేదు. ఎమ్మెల్యేను కలవండి అని, మరి ఎమ్మెల్యే వద్దకు వెళ్తే నాదేముందు ఇది కాంగ్రెస్ ప్రభుత్వం వారు నిధులు ఇస్తేనే పనులు జరుగుతాయని అన్నారని కొందరు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. దీంతో తమ చేతుల్లో ఏమీలేదు అన్న నాయకులతో ఏమి మాట్లాడాలో తెలియక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. మూడు పార్టీలు ఆయా స్థానాల్లో ఈ నియోజకవర్గంలో ఉండడంతో ప్రజలకు వింత అనుభవాలు ఎదురవుతున్నాయి. కార్పొరేటర్లు కాలనీల్లో పర్యటిస్తున్నా, నిధులు మంజూరు కావాలసి ఉందనే సమాధానాలు ఎదురవుతున్నాయి. మరోవైపు ఎమ్మెల్యే గతంలో కంటే ఇప్పుడు పర్యటనలు చాలా వరకు తగ్గించారనే తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కావడంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తేనే పనులు చేపడతారంటూ కొంతమంది బీఆర్ఎస్ లీడర్లు చెప్పుకొచ్చారు. ఇక స్థానికంగా కాంగ్రెస్ ప్రభావం అంతగా లేకున్నా.., రాష్ట్రంలో ప్రభుత్వం ఉండడంతో ఇటువైపు కూడా ఓ కన్నేయాలని ప్రజలు కోరుతున్నారు.

పనులన్నీ పెండింగ్‌లోనే..

ఎల్బీనగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో గతంలో మంజూరైన పనులన్నీ పెండింగ్‌లోనే ఉండిపోయాయి. ముఖ్యంగా హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలోని పలు కాలనీలకు మంజూరైన రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, వాటర్, విద్యుత్ కు సంబంధించిన పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఓవైపు స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పుకుందామని అంటే పార్టీలపైనే వేసుకోవడం సరిపోతుందని, సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పార్టీలను పక్కకు పెట్టి కాలనీల అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరుతున్నారు.

## సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో 2.05 కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సర్వతోముఖాభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా మరిన్ని నిధులు వెచ్చించి నిజాంపేట్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఎం.సుజాత, బాలాజీ నాయక్, పైడి మాధవి, లక్ష్మి కుమారి, రాఘవేంద్ర రావు, గాజుల సుజాత, రవి కిరణ్, కో-ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు మంజునాథ్, సాంబశివా రెడ్డి, శ్రీకర్ గుప్త, ప్రవీణ్, కుమార్ రెడ్డి, అజయ్ చౌదరీ, దూసకంటి వెంకటేష్, ఖాన్ సాబ్, నబీ, ఎండి. సలీం, స్వామి, దశరథ్, బిక్షపత్తి, ముత్యాలు, బైండ్ల నగేష్,యాదగిరి గౌడ్, జశ్వంత్, జలగం చంద్రయ్య, నాగ శ్రీనివాస్ యూత్ ప్రవీణ్, మెహబూబ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, స్వర్ణ కుమారి, కృష్ణ మంజరి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకట రామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ అతని ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. బహదూర్ వెంకట రామారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి మాట్లాడుతు రెడ్డి సోదరులందరు ఐఖ్యంగా ఉంటూ అందరి పట్ల సేవా తత్వంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి నీలంరెడ్డి, పావనీరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, మల్లాపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు కాసం రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ శ్రీనివాస్‌రెడ్డి, ఆరకాల పద్మారెడ్డి, ధర్మారెడ్డి, రంగారెడ్డి, ముత్యంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శైలేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్వాల్, దినకర్ నగర్‌లో కిడ్జూస్ కింగ్ డం స్కూల్‌ను ప్రారంభించిన మైనంపల్లి హన్మంత రావు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ వెంకటపురం డివిజన్ దినకర్ నగర్ లో కిడ్జూస్ కింగ్ డం స్కూల్ ను శుక్రవారం మల్కాజగిరి మాజీ ఎం. ఎల్. ఏ., మైనం పల్లి హన్మంత రావు, నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఆటా పాటలతో స్కూల్ వైపు ద్రుష్టి సారించేలా కిడ్స్ స్కూల్స్ బాగా ఉపయోగ పడతాయని అన్నారు. ఈ ప్రాంతం లో చుట్టూ ప్రక్కల నివసించే వారికి అందుబాటులో ఈ స్కూల్ ను ప్రారంభించినందుకు నిర్వాహకులు ఫౌండర్ సెల్వ రాజు, కరెస్పాండెంట్ లత రాజు, ప్రిన్సిపాల్ రెజీనా లెస్లిన్, ప్రియాంక, లెస్లిన్ రాజు, కింగ్స్ లీన్ లను అభినందించారు. పిల్లలను ఆటపాటలతో చదువువైపు మల్లించడం తో పాటు వారి పట్ల శ్రద్ద చూపుతూ వారి తల్లి తండ్రుల మెప్పు పొందాలని ఈ స్కూల్ ముందు ముందు మంచి అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాన్నారు.కార్యక్రమం లో నాయకులు అశోక్ రెడ్డి, తమ్మల సంజీవ్ కుమార్ చిట్టీ బాబు,తదితరులు పాల్గొన్నారు.



# జనం కోసం వీర మరణం పొందిన గొప్ప భారతీయ విప్లవకారుడు తుర్రేబాజ్ ఖాన్

**- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జనం కోసం, బ్రిటిష్ పాలనా అంతం కోసం , నిరంకుశ నిజాం పాలనా నుండి విముక్తి కోసం వీర మరణం పొందిన తుర్రేబాజ్ ఖాన్ గొప్ప భారతీయ విప్లవకారుడు అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ కొనియాడారు. 1857 సిపాయి తిరుగుబాటు, దేశ మొదటి స్వాతంత్ర్య యుద్ధ స్వతంత్ర సమరయోధుడు తుర్రేబాజ్ ఖాన్ 168 వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్, కోఠి, మొదటి స్వాతంత్ర్య యుద్ధ అమరవీరుల స్మారక స్తూపం వద్ద సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ.టి. నరసింహ తోపాటు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ప్రముఖ సామాజికవేత్త మోటూరి కృష్ణ ప్రసాద్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి. వెంకటేశం తదితరులు తుర్రేబాజ్ ఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.టి. నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ వారి పెత్తనాన్ని, నిజాం దోపిడీని తీవ్రంగా ద్వేషించిన తుర్రేబాజ్ ఖాన్ కోఠి లోని బ్రిటిష్ నివాసంపై దాడి చేయడానికి 6,000 మందిని సమీకరించిన ధైర్యవంతుడని, హైదరాబాద్ రాష్ట్రంలో బ్రిటిష్ వారికి, నిజాం కు వ్యతిరేకంగా పోరాడి బ్రిటిష్ వారిచే ఉరితీయబడ్డా గొప్ప గొప్ప దేశభక్తుడు అని గుర్తు చేసారు. మనమందరం మర్చిపోయిన తుర్రేబాజ్ ఖాన్ ప్రథమ భారత స్వాతంత్ర పోరాటం లో హైదరాబాద్ హీరో అని, రాష్ట్ర ప్రభుత్వం అయన సేవలను గుర్తించి హైద్రాబద్వ్ ట్యాంక్ బండ్ పై తుర్రేబాజ్ ఖాన్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ ఈ.టి. నరసింహ విజ్ఞప్తి చేసారు. వి.ఎస్.బోస్ మాట్లాడుతూ.. బ్రిటీష్ వారి బారి నుండి నిజాం ఆధిపత్యాలను విముక్తి చేయడానికి తుర్రేబాజ్ ఖాన్ తన జీవితాన్ని వీరోచితంగా దేశానికి అర్పించాడని గుర్తు చేసారు. మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. 1857 లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ జ్వాలలను హైదరాబాద్ రాష్ట్రంలో వ్యాపింపజేసింది తుర్రేబాజ్ ఖాన్ అని గుర్తు చేసారు. అవిశ్రాంత పోరాటాన్ని సాగించిన తుర్రేబాజ్ ఖాన్ ను జనవరి 24న తూఫ్రాన్ లో శత్రుసైనికులు కాల్చి చంపి, భౌతికకాయాన్ని సంకెళ్ళతో కట్టేసి హైదరాబాద్ నగరంలోని సుల్తాన్ బజారు పోలీసు స్టేషను ఉన్న చోట బహిరంగంగా వేలాడదీసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, మహమద్ సలీం,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆరుట్ల రాజ్ కుమార్ చెట్టుకింది శ్రీనివాస్,మహమూద్,జంగయ్య, గ్యార నరేష్, ఇమ్రాన్, చైతన్య, కళ్యాణ్, అనిల్, భవన నిర్మాణ కార్మిక నాయకులు కాశన్న, సి.శ్రీనివాస్, ఆటో యూనియన్ నాయకులు అశోక్,ఓయు నాయకుడు అశ్విన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు అడ్డుపడితే ఊరుకోం ...

**ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు బిఎన్.రమేష్ కుమార్ మాదిగ హెచ్చరిక**



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తే ఊరుకోమని జాతీయ మాదిగ రాజకీయ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు బిఎన్.రమేష్ కుమార్ మాదిగ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మందకృష్ణ ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న ట్యాంక్ బండ్ పై తలపెట్టనున్న 'లక్ష డప్పులు-వేల గొంతుకలు' కార్యక్రమానికి మాదిగ రాజకీయ పోరాట సమితి, మహాజన పోరాట సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటికో డప్పు , ఊరుకో బస్సు గా కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వివేక్ వర్గీకరణకు అడ్డుపడవుద్దని కోరారు. తమను అడ్డుపెట్టుకొని వారి కుటుంబంలో అనేక రాజకీయ పదవులు దశాబ్దాలుగా అనుభవిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేతలు పి.సంపత్, గద్దల కుమార్, ఈరెల్లి శ్రీనివాస్, చిన్న అంజనీ, మల్లెపాక చంద్రమౌళి, ఆర్.బాగయ్య మాదిగ, చిట్యాల సాయన్న, రవి, మల్లికార్జున్, ప్రసాద్, అలివేలమ్మ, నేరెళ్ల కుశాల్ కుమార్, కట్కూరి శ్రీనివాస్, అనిల్ కుమార్, బి.నవీన్, సుంకశాల సంపత్ మాదిగ, అరుణ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు.

# ముగిసిన పోలీస్ స్పోర్ట్స్ మీట్ -2024



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీస్ స్పోర్ట్స్ మీట్ -2024 నిర్వహించబడింది. ఈ క్రీడా వేడుకలు ఈనెల 20 ,21,22, 23 తేదీలలో జరిగాయి. గోషామహల్ శివలాల్ పోలీస్ స్టేడియం లో జరిగిన ఈ స్పోర్ట్స్ మీట్లో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, ఫుట్బాల్, క్రికెట్, హాకీ, టగ్ ఆఫ్ వార్, 100 మీటర్ల పరుగుపందెం, 200 మీటర్ల పరుగుపందెం, 1500 మీటర్ల పరుగుపందెం, 4%శ%100 రీలే, షాట్పుట్, లాంగ్ జంప్, షటిల్ బ్యాడ్మింటన్, రెజ్లింగ్, బాక్సింగ్, వెయిట్లిఫ్టింగ్ వంటి ఆటలు, క్రీడలు, ట్రాక్ మరియు ఫీల్డ్ ఈవెంట్లలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు అన్ని ఈవెంట్లలో చక్కగా ప్రదర్శన ఇచ్చి మొత్తం 22 పతకాలు గెలుచుకున్నారు. హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ విశ్వ ప్రసాద్, ఐపీఎస్, బి.కె. రాహుల్ హెగ్డే, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్-1, ఎన్. అశోక్ కుమార్, డీసీపీ ట్రాఫిక్-2 మరియు ఆర్. వెంకటేశ్వర్లు, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్-3 అధికారులు పాల్గొన్న ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే క్రీడా వేదికల్లో మరిన్ని పతకాలు గెలుచుకోవడానికి, జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అయ్యేలా ప్రదర్శన చేయాలని ఉత్సాహపరిచారు.

# వైట్ నోయిస్ అకాడమీ పదో వార్షికోత్సవం

**అభివృద్ధి చెందుతున్న నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం**



బంజారాహిల్స్, మేజర్ న్యూస్: వైట్ నోయిస్ అకాడమీ తన పదో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అకాడమీ సీఈవో వినాయక్ మాట్లాడుతూ, "భవిష్యత్తు ప్రపంచానికి తగిన నాయకులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అన్నారు. కరికులమ్ డైరెక్టర్ డాక్టర్ శ్రుతి ఆర్య మాట్లాడుతూ, గ్లోబల్ అవకాశాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రాజెక్టులతో విద్యార్థులకు అద్భుతమైన అనుభవాలను అందించడమే తమ కృషి అని తెలిపారు.వైట్ నోయిస్ ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన జూనియర్ కార్పొరేట్ ఎంట్రప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ప్రవేశ పరీక్షను మార్చి 27, 2025న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రియల్ ఆఫీస్ అనుభవం, ఏఐ/ఎంఎల్ ప్రాజెక్టులు, గూగుల్, ఎన్వీఐడీఐఏ వంటి గ్లోబల్ కంపెనీల సర్టిఫికేషన్‌లు పొందేందుకు అవకాశం ఉంటుంది.

## బీజేపీ ఆధ్వర్యంలో యూసఫ్ గూడలో సంవిధాన్ గౌరవ్ అభియాన్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: యూసఫ్ గూడ డివిజన్ లక్ష్మి నరసింహ నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు కాట్రాజ్ రాజా ఆధ్వర్యంలో జరిగిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగరాజు, ప్రేమ్‌కుమార్, రవి యాదవ్, ప్రశాంత్ కుమార్, నరసింహ స్వామి, సాయి కుమార్, హరీష్ శాంతి, పవన్, వెంకటేష్ కుమారి, స్వప్న, క్రాంతి, కల్పన వి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-cum-V ADDL. J.M.F.C. MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT L.B.NAGAR
O.S.No. 944 of 2024
Between:-
Smt.Kandaloju Anasuya .. Plaintiff
And
1. Tahsildar, Uppal Mandal, R.R.Dist
2. All Concerned .. Defendants
To
All Concerned,
Please take notice that the above named Plaintiff filed the above O.S. to declare her as Legal Heir of late Kandaloju Bala Krishna S/o late Kandaloju Jagannatham, who died on 06-04-2024 and the matter is posted to 04-02-2025 for appearance and objections, if any, as such if any person/s is/are having any objection/s, they may appear before the Hon'ble V Addl. Junior Civil Judge cum I Addl. J.F.C.M., Medchal-Malkajgiri District, at L.B.Nagar, on 04-02-2025 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits.
// By order of the Court //
B.MALLESHA,
Advocate
Plot No.9, 3rd Floor, Road No.1,
Santhoshimatha Temple Colony, .
Hasthinapuram, Hyd-500 079.
Cell : 9948743976.

# నిజాంపేటలో ఘనంగా పరిటాల వర్ధంతి వేడుకలు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పరిటాల రవి వ్యక్తి కాదు వ్యవస్థ అని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ అన్నారు. శుక్రవారం నిజాంపేట వీఎస్ హెూమ్స్ గ్రౌండ్‌లో పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పరిటాల అని, ఆయన అడుగు జాడల్లో నేటి తరం నేతలు పయనించాలన్నారు. పరిటాల జీవితం ఎత్తుపల్లాలలో కొనసాగినా చివరి వరకు నమ్ముకున్నవారికి అండగా నిలవడమే కాకుండా వారికోసం ఎంతవరకైనా వెళ్ళేవా డన్నారు. కొంతమంది మాత్రమే చరిత్రలో అజరామంగా నిలిచిపోతారని, అలాంటి మహనీయుల్లో పరిటాల ముందు వరుసలో ఉంటారన్నారు. ప్రతి యేటా నిజాంపేట యూత్ అసోసియేషన్ సభ్యులు పరిటాల రవిని గుర్తు చేసుకోవడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. బడుగు వర్గాలకు న్యాయం చేయడంలో పరిటాల ముందుండేవారని కొనియాడారు. ఎంతమంది నాయకులు ఉన్నారని కాదని, వారిలో ప్రజల గురించి తపించే నాయకులు ఎందరున్నారనేది ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం, డాక్టర్ లీడర్ నర్సింహారెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కాసాని వీరేష్, పరిటాల యూత్ అసోసియేషన్ సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ, చుండూరి అనంతయ్య చౌదరి, నేలపాటి కరుణాకర్‌రావు, కోటపాటి రమేష్, మక్కెన వెంకటరావు, అడుసుమల్లి శశి, కాకాని ఆంజనేయులు, రావూరి మౌలేశ్వరరావు, వల్లూరి సత్యప్రసాద్, గడికోట ఫణీంద్ర, అక్కినేని సుధాకర్,వలేటి కోటి, కొలికినేని శాండ్ శివ, మోరంపూడి రామక్రిష్ణ చౌదరి, సాదినేని సత్యక్రిష్ణ చౌదరి, శివరామ్ మిత్రమండలి సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# కుంచెతో ప్రముఖుల చిత్రాలకు ప్రాణం పోస్తున్న కృష్ణమాచారి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రాన్ని తన కుంచెతో చిత్రీకరించిన దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు కాండురి కృష్ణమాచారి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన నేపథ్యంలో అందజేశారు. తన చిత్రాన్ని చూసిన మహేష్ కుమార్ గౌడ్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ, తనను అభినందించారు. అర్చకుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తూ, తనకెంతో ఇష్టమైన డ్రాయింగ్ ను ఖాళీ సమయాలలో నిర్వహిస్తూ ఉంటారని చెప్పారు. ఎంతోమంది ప్రముఖుల చిత్రాలను తన కుంచతో చిత్రీకరిస్తూ బహుమతులుగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా సిటీ పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌మీట్-2025 విజయోత్సవ ముగింపు వేడుకలు గోషామహల్‌లోని శివకుమార్‌లాల్ పోలీస్ స్టేడియంలో గురువారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్పోర్ట్స్ మీట్‌లో విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేకంగా బహుమతిని ప్రధానం చేశారు. ఈ ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథులుగా నగర పోలీస్ కమీషనర్,డి.జి. సి.వి. ఆనంద్, శ్రీమతి లలితా ఆనంద్‌లు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల సమక్షంలో పురుషులు,మహిళలకు నిర్వహించిన 100 మీటర్ల పరుగు పందెం,టగ్ ఆఫ్ వార్,గుర్రాల జంపింగ్,పెగ్గింగ్‌వంటి ఆటలు అందరిని ఎంతగానో ఆకర్షించాయి. ఈ సందర్భంగా దేశ భక్తి గీతాలతో సభ ముగింపు వేదిక ప్రాంగణం సభికులందరిని ఎంతో ఆకట్టుకుంది. ఈ ముగింపు కార్యక్రమంలో వివిధ ఆటల్లో ప్రవిజేతలుగా నిలిచిన విజేతలకు ప్రత్యేకంగా ట్రోఫీలు,పతకాలను ముఖ్య అతిథులు అందజేశారు. నాలుగు రోజులపాటు జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో సి.ఏ.ఆర్. క్వార్టర్స్ అన్నింటింలోనే మొదటి విజేతగా నిలిచింది. సి.ఎస్.డబ్ల్యు. -టాస్క్‌ఫోర్స్ జట్టులు రెండో స్ధానంలో నిలిచింది.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతికుమారి మాట్లాడుతూ హైదరాబాద్ సిటీ పోలీసుల వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2025 నిర్వహణ ,మీరు చేస్తున్న కృషి చాలా బాగుందని ప్రశంసించారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడా సమయం ఉండాలయిన, క్రీడలు ఆడడంవల్ల శారీరకంగా,మానసికంగా ఎంతో ధృఢంగా ఉండేందుకు తగిన వీలు కలుగుతుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ ప్రసంగిస్తూ ఉద్యోగుల పోటీ తత్వాన్ని క్రీడా స్ఫూర్తిని చూసిన తర్వాత తనకు ఎంతో ఆనందం కలిగిందన్నారు. కీడలవల్ల సంకల్ప శక్తి,ఒడిదుడుకులను అధికమించే సామర్థ్యాన్నిపెంచిఆత్మ విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను ఎంతో విజయవంతం చేసినందుకు అందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. మరికొన్ని రోజుల్లో రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్‌షిప్‌పోటీలుకూడ నిర్వహిస్తామని,ఎంత పని ఒత్తిడిలో ఉన్న ఫిట్‌నెస్‌కోసం సమయాన్ని కేటాయించాలన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,శ్రీమతి నందితా మాన్,ట్రాఫిక్ అదనపు కమీషనర్ పి. విశ్వ ప్రసాద్,జాయింట్ సి.పి. పరిమళ హానా నూతన్, డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,తోపాటు ఇతర విభాగాల అధికారులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అభినందనీయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అభినందనీయమని హయత్ నగర్ 1, 2 డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డ్రైవర్స్ డే సందర్భంగా హయత్నగర్ 1,2 డిపోల ఉద్యోగులతో డిపో నుండి హయత్నగర్ బస్టాండ్ వరకు ర్యాలీ తీసి, రోడ్డు మీద డ్రైవింగ్ చేస్తున్న ప్రతి ఒక్క వాహన డ్రైవర్ కు పుష్పగుచాలు, అందించి అభినందనలు తెలిపారు. అనంతరం బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ లు జాగ్రత్తగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, మద్యపానం, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని కోరారు. తర్వాత డ్రైవర్ లకు పండ్లు, మిఠాయి లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు విజయ కుమారి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, సయ్యద్ పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : తెలంగాణ చాంబర్ ఆఫ్‌కామర్స్ ఇండస్ట్రీ 2025 డైరీని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన చాంబర్‌లో ఆవిష్కరించారు.సంస్థ అధ్యక్షుడు మహేశ్వరం కార్తిక్, ఉమెన్స్‌వింగ్ ఛైర్‌పర్సన్ బెల్లం మాధవి,ప్రత్యూష ,వంశీ,సౌజన్య ఈ డైరీ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ప్రారంభం

-చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - కార్మికులకు ఉపాధిని కల్పిద్దాం -ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలను ఆదరించడం ద్వారా కార్మికులకు ఉపాధిని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు తెలిపారు. భారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలతో అందానికి అందం, దర్జాతో కూడిన ఠీవి కనపడుతుందన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు నగర ప్రజలకు అందించాలన్న సంకల్పంతో ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ను మణికొండ షిర్డి సాయినగర్‌లోని సుందర్‌గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశామని మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాదర్‌లు తెలిపారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు, వస్తువులను ఉత్పత్తి ధరలకే అందించాలన్న లక్ష్యంతో ఎగ్జిబిషన్‌లో దేశంలో ప్రసిద్ది చెందిన ప్రాంతాల నుంచి నైపుణ్యం కల్గిన కళాకారుల చేతులతో రూపుదిద్దుకున్న వస్త్రాలు, వస్తువులను అందుబాటులో ఉంచామన్నారు. ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతా వర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ శారీస్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర అన్ని రకాల వస్తువులు మేళాలో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బీజేపి నాయకులు

ప్రజా సేవకే కమలం పార్టీ అంకితం - మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్.. ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు ప్రజల సేవకే బీజేపి పార్టీ నేతలు, కార్యకర్తలు అంకితమతున్నారని ఆ పార్టీ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మహాత్మానగర్ బస్తీకి చెందిన ఇద్దరు మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో దరకాస్తు చేసుకున్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇద్దరికి నిధులను మంజూరు చేయించారు. సోమేశ్వర్ రావు 45500, కృష్ణ 60 వెయిల రూపాయాల విలువగల చెక్కులను బీజేపి నాయకుల చేతుల మీదుగా రహ్మత్‌నగర్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ నగర అధ్యక్ష్యులు గౌతం రావు, జూబ్లీహిల్స్ నియోజనవర్గం ఇన్‌చార్జ్ లంకాల దీపక్ రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, నగర అధికార ప్రతినిధి కొలను సత్యనారాయణ, డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్, నేతలు లక్క మహేష్, శంకర్, జబ్బార్ పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకం అవ్వాలి : కూన శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి గురుంచి చేస్తూ ప్రజలతో మమేకం అవుతూ వారి మన్ననలు పొందాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్బంగా కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యక్రమంలో భాగంగా తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, సంజీవ్ కుమార్, టైగర్ రాములు, నరసింహారెడ్డి, పరశురాములు, రామ్ చందర్, శ్యామల, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రమాదకర విద్యుత్ తీగల క్రమబద్ధీకరణ : కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపపేట్ డివిజన్ పరిధి సుల్తాన్ హల్వా హరిజన బస్తి లో ప్రమాద కరంగా పడిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం స్థానిక కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. చంపాపేట్ డివిజన్ పరిధిలో చాలా చోట్ల తుప్పు పట్టి ప్రమాద కారంగా పడిపోయే దశలో ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని మరియు పలు బస్తీల్లో కరెంట్ తీగలు ఒకే చోట కుప్పలుగా వుండి గాలి వానలకు తెగిపడే పరిస్థితిలో వున్నాయని. కరెంట్ ద్వారా ప్రమాదాలు ఏర్పడకుండా కరెంట్ తీగల క్రమబద్ధీకరణ చేపట్టి అవసరం వున్న చోట కేబుల్ వైర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు వివరించారు. ఎక్కడ ప్రమాదం కలిగిన అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా సిబ్బంకి దిశా నిర్దేశం చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏ.ఈ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు యోగిరాజ్, దొబ్బ శ్రీను, బస్తి వాసులు రాజు, కేశవులు, అశోక్, దొబ్బ నరసమ్మ, బైగళ్ళ బాలామని, బైగళ్ళశంకరమ్మ, చమట్ల నరసింహ మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలలో శాశ్వత రిక్రూట్‌మెంట్స్ లేక పతనం అంచుకు చేరాయి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంస్కరణల నేపథ్యంలో యూనివర్సిటీలు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నాయి. కాంట్రాక్టు ,పార్ట్ టైం అధ్యాపకులను తెచ్చి విద్య వ్యవస్థను పాలకులు నాశనం చేశారని ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం అన్నారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తెలంగాణ రాష్ట్ర విద్యాలయాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు, కాంట్రాక్టు అధ్యాపకుల తోడ్పాటు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా పౌరహక్కుల నేత ప్రొ. హరగోపాల్, ఎమ్మెల్సీ ప్రొ కోదండరాం, విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారుకొండ వెంకటేష్, ఓయూ మాజీ విసి సత్యనారాయణ, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర రావు , జేఏసీ అధ్యక్షులు డాక్టర్ వేల్పుల కుమార్ లు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలో ఉన్న 1200 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గత 20 ఏళ్లుగా పని చేస్తున్న , పనికి తగ్గ వేతనం లభించడం లేదన్నారు. కాంట్రాక్టు సిస్టంలో ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పెన్షన్స్ ఉండవని అన్నారు. అర్హత కలిగిన వారిని రెగ్యులర్ చేయాలని తెలిపారు. హైకోర్టు ,




కేంద్రం ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరలో వీరి సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు. పదవీ విరమణ వయసు పెంపు సమాచారం ప్రభుత్వము నుంచి లేదని, నిరాధారమైన వార్తగా ఎమ్మెల్సీ కోదండరాం కొట్టి పారేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ, డాక్టర్ రాజు, డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సనత్, 12 యూనివర్సిటీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ బస్సుల నిర్వాకం గత ప్రభుత్వానిదే

- తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ బస్సుల రాక కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమేయం లేదు
- తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకం గత ప్రభుత్వానిదే




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ పేరుతో 2015 ఏప్రిల్ లో విద్యుత్ బస్సుల స్కీంను తీసుక రావడం జరిగింది. జీసిసి గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ పద్ధతిలో ఒక్క బస్సుకు కోటి రూపాయల సబ్సిడీ ఇచ్చే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం ఫేమ్ 1 పథకం లో 2019 లో ఎలక్ట్రా కంపని ద్వారా. 40 బస్సులు మెగా సంస్థ తీసుకోవడం జరిగింది. 2023 -24 లో టిఆర్ఎస్ ప్రభుత్వం లో పువ్వాడ అజయ్ కుమార్ రవాణా మంత్రిగా ఉన్నప్పుడే ఎన్ ఈ బిపి నేషనల్ ఎలక్ట్రికల్ బస్సు పాలసి ప్రకారం సిటీలో 500 బస్సులకు మరియు జిల్లాలలో 500 బస్సులకు ఒప్పందం చేసుకున్నది. వివిధ కారణాల వలన మ్యానిఫ్యాక్చర్ లేట్ అవడం గత ప్రభుత్వం అధికారం కోల్పోవడం వలన టిఆర్ఎస్ ప్రభుత్వ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన ఒప్పందం ప్రకారమే సిటీలో 200 బస్సులు, జిల్లాలలో 200 బస్సుల వరకు రోడ్లపైకి రావడం జరిగింది. గత ప్రభుత్వ ఒప్పందం ప్రకారం ఇంకా 600 ఎలక్ట్రికల్ బస్సులు ఇంకా రావలసి ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ 14 నెలల కాలంలో ఒక్క టెండర్ కూడ వేయలేదు ఒక్క అద్దే బస్సును కూడ తీసుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు విద్యుత్ బస్సుల గురించి ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. కానీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు విద్యుత్ బస్సులను కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒప్పందం చేసుకుని విద్యుత్ బస్సులను తెస్తున్నట్లు ప్రచారం చేయడాన్ని స్టాఫ్%ఽ% వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఖండిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్ధకంగా మారటానికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమని కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం ద్వారా తన సొంత కాళ్ల పై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని సింహపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విఎస్ఆర్ రామ్ రెడ్డి చికెన్ సెంటర్, పాల కేంద్రంను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు తిరుమలేష్, రామ్ కుమార్, సత్తిరెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, మనీ రెడ్డి, సుంకరి వినోద్, వినోద్, యాదవ్, యజమానులు మహిపాల్ రెడ్డి, స్థానికులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి బోనల జాతరలో పాల్గొన్న గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధి సుమిత్రానగర్ లోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి మాత అమ్మవారి బోనాల జాతరలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల భాస్కర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మల్లేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, మాచర్ల భద్రయ్య, వేణు, చంద్రశేఖర్, శీను, వాసు, వెంకటేశ్వర్లు, విద్య సాగర్, జై, మోహన్ రావు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చత్తీస్ ఘడ్‌లో ఆదివాసీల హననం జరుగుతుంది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చత్తీస్ ఘడ్ లో ఆదివాసీల హననం జరుగుతుందని, ఎన్కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్యలేనని ఆపరేషన్ హత్యాకాండను వెంటనే నిలిపివేయాలని పౌర హక్కుల నేతలు కోరారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ పౌర హక్కుల సంఘం, మానవ హక్కుల వేదిక ప్రజాస్వామ్యత హక్కుల పరిరక్షణ సంస్థ పౌర హక్కుల పరిరక్షణ కమిటీ పౌర హక్కుల పర్యవేక్షణ కమిటీ ల ఆధ్వర్యంలో హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మాట్లాడారు. దేశంలో ఉన్న అన్ని వ్యవస్థలు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయని అన్నారు. కార్పొరేట్ల కోసం జరుగుతున్న కగార్ హత్యాకాండను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. హక్కుల సంఘాలకు, మేధావులకు ఛత్తీస్ ఘడ్ లో ప్రవేశం లేదన్నారు. ఎన్కౌంటర్లు ఆపి సీజ్ ఫైర్ చేస్తూ చర్చలు జరపాలని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పౌరహక్కుల సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ రావు ,పౌర హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి జె వింధ్యాల తదితరులు పాల్గొన్నారు.

# గోరక్షా చట్టాన్ని పటిష్టంగా అమలు జరగాలి

**తెలంగాణ గోశాల ఫెడరేషన్, గౌరవ అధ్యక్షులు. మహేష్ కుమార్ అగర్వాల్**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : గోరక్ష చట్టం పటిష్టంగా అమలు జరగాలని గోశాలల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ కుమార్ అగర్వాల్ డిమాండ్ చేశారు. గోరక్ష చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, ఉదాసీనత కారణంగా వేలాది గోవులు పశు వధ శాలలకు తరలిపోవడం విచారకరమని, తెలంగాణ గో శాలల ఫెడరేషన్, గౌరవఅధ్యక్షులు. మహేష్ కుమార్ అగర్వాల్ మండిపడ్డారు. శుక్రవారం జాతీయ పశు సంక్షేమ వారో త్స చవాలను పురస్కరించుకుని,కాత్యాయనీ గోశాలలో అగర్వాల్ ఆధ్వర్యంలో అక్కడి పశువులకు దాన అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మార్గాలలో తరలి పోతున్న గోవులను రక్షించడానికి చట్టాలు ఉన్నా, దుండగుల పై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోవును జాతీయ ప్రాణి గా కేంద్రం ప్రకటించాలని కోరారు. గో ఆధారిత ఉత్పత్తులను ప్రభుత్వం ప్రొత్స హిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. గో ఉత్పత్తులపై ఆసక్తి ఉన్నవారు 9106300059 నెంబర్ లో సంపాదించాలన్నారు. కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రేంచంద్ మునోద్, కాత్యాయనీ,మనోహర్ రాజు, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తములుగా ఎదగాలి

- పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం
- విజయవంతమైన జిల్లా స్థాయి జీవ శాస్త్ర ప్రతిభా పోటీ పరీక్ష

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ బయో సైన్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎన్.బి.వై, బి.వై.ఎన్.వి.ఎస్ యాదవ్ జడ్.పి.హెచ్.ఎస్ సాహెబ్‌నగర్ వేదికగా శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి జీవ శాస్త్ర టాలెంట్ పరీక్ష విజయవంతంగా ముగిసింది. తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, మోడల్ స్కూల్ రెసిడెన్షియల్ స్కూల్స్ మూడు విభాగాలలో పరీక్షను నిర్వహించగా రంగారెడ్డి జిల్లా 27 మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 30 బహుల ఐచ్ఛిక ప్రశ్నలతో 45 నిముషాల సమయంతో నిర్వహించబడ్డ ఈ పరీక్షలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి ఉత్తమ మార్కులను సాధించి వివిధ స్థానాలలో నిలిచారు. రంగారెడ్డి జిల్లా బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు రావుల రాజమల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సభలో పాల్గొన్న వక్తలందరూ నిత్య జీవితంలో జీవ శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను, పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్రను విడమర్చి వివరిస్తు విద్యార్థులందరు జీవశాస్త్రాన్ని ఇష్టంతో చదివి డాక్టర్లు, శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ముగింపు సభకు ముఖ్య అతిథులుగా జిల్లా సైన్స్ అధికారి వై. శ్రీనివాస్‌రావు,




గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్, డిసిఈబి సెక్రటరీ జనరల్ అరుణ్ సార్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్, రాధాక్రిష్ణరెడ్డి, బయోసైన్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వనమల ఆంజనేయులు, కమిటి సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న గైడ్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమ నిర్వహణకు అన్ని సదుపాయలు కల్పించి, నిర్వహణ ఖర్చులు నక్క శ్రీనివాస్‌యాదవ్ కల్పించడం పట్ల నిర్వాహకులు నక్క శ్రీనివాస్ సేవలను కొనియాడారు.

## జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించినందుకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ నేతలకు సత్కారం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రమోసన్లు కల్పించడంలో ఎంతో సహకారం అందించిన టి.ఎన్.జి.ఓ.సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్),హైదరాబాద్ ఆర్.జె.డి. విజయలక్ష్మి,అసిస్టెంట్ డైరెక్టర్ శాస్త్రిలను గురువారం టి.ఎన్.జి.ఓ.స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం.భాస్కర్‌ల ఆధ్వర్యంలో కల్సి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ ఎం.భాస్కర్,రాజేశ్వర్ ప్రసాద్,శశికాంత్‌రెడ్డిలు ప్రత్యేకంగా టి.ఎన్.జి.ఒ. కేంద్ర సంఘం నేతలకు, వెంకటన్న,సత్యనారాయణ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు కొండల్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, విద్యాశాఖ ఆర్.జె.డి. ఇతర అధికారులకు,యూనిట్ ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు రుగేష్,జయంతిరెడ్డి,ఎం.వై.రవి,ఫెరోజ్,ముజాహిద్,వైదిక్, ప్రభాకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొని,అనంతరం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను శుక్రవారం నాంపల్లిలోని హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో కె. రామకృష్ణ, డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవితోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కె. రామకృష్ణ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల పత్రికగా సూర్య దినపత్రిక ప్రజల్లో ఎంతో ఆదరణను పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ విజయ్‌కుమార్,ప్రియంక పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఉస్మానియా డెంటల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సర్‌జీవ్ సింగ్ యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃʻʻసూర్యʼʼ దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను శుక్రవారం అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ప్రిన్సిపల్/ సూపరింటెండెంట్ డా. సర్‌జీవ్ సింగ్ యాదవ్,కళాశాల ఆర్.ఎం.ఓ. ఎస్. జగదీశ్వర్‌రావుతోకల్సి లాంఛనంగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలబడి,ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో కీలకపాత్రను పోషిస్తుందన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన





దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో శుక్రవారం సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో నూతనంగా నిర్మించబోయే కమాన్, బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్, 24 వ వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేష్ ముదిరాజ్, కుర్మ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి సమస్య ఉండదు - కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్.. ప్రతీ వేసవిలో డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు రానున్న రోజుల్లో ఉండవని కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. రహ్మత్‌నగర్ కూడలి నుండి కూరగాయల మార్కెట్ వరకు 10.5 లక్షల నిధులతో చేపడుతున్న వాటర్ పైప్‌లైన్ పనులను సీఎన్.రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అనేక బస్తీలలో నీటి సమస్య ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులు, వినతలుపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నం కాకుండా మరమత్తులు, అవసరమైన చోట కొత్త పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఎన్.రెడ్డి తెలిపారు. రానున్న వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## అభివృద్ది పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅభివృద్ది పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు ఉపయోడపడే విధంగా ఉండాలని హయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సూచించారు. డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం కార్పోరేటర్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎప్పటికపుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవల్స్ సరి చూసుకుంటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎఈకి తెలిపారు.

## రోడ్ సెఫ్టీ ఉత్సవాలు - పర్వా-కేర్ పేరుతో అవగాహన కార్యక్రమాలు



చార్మినార్, మేజర్ న్యూస్: రోడ్ సెఫ్టీ ఉత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు మొఘల్ పుర గవర్నమెంట్ బాయిస్ హైస్కూల్ లో పర్వా-కేర్ పేరుతో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బండ్లగూడ ఆర్టీఏ ఎంవీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిబిహెచ్ఎస్ హెచ్ఎం ఎస్. రామచంద్రరావు, ఏఎంవీఐ బి. అనిరుధ్, ఏఎంవీఐ బి. ప్రసాద్ నాయక్, బహదూర్ పురా ఎంఆర్ఐ ఇ. సాయి కిరణ్, మీర్ చౌక్ ట్రాఫిక్ సీఐతోపాటు కానిస్టేబుల్ ఎస్. మహేందర్ సింగ్, హోంగార్డ్ జె.జయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో మోటారు వాహనాల సంఖ్య వేగంగా పెరగడం వల్ల రోడ్డు ప్రమాదాలు సర్వసాధారణం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరిలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా పర్వా-కేర్ అనే నినాదంతో రోడ్డు భద్రతా మాసం సందర్భంగా జనవరి ఒకటో తేదీ నుంచి ఈ నెల 31వ తేదీ వరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమంలో మనమంతా పాల్గొని విలువైన వ్యక్తుల ప్రాణాలను కాపాడుకుందాం, మన రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా చేద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు రోడ్డు భద్రత కోసం, ప్రమాదాల నివారణ కోసం పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం ఎలా అంటే? 1) రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి, 2) అతివేగం ప్రమాదకరమని గమనించాలి 3) ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి 4) కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా సీటు బెల్టులు ధరించాలి 5) మద్యం సేవించివాహనం నడపకూడదు 6) డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించవద్దు 7) ద్విచక్ర వాహనంపై ఇద్దరు కంటే ఎక్కువ మంది ప్రయాణించడం ప్రమాదకరం 8) రోడ్డు భద్రతా నియమాలను వాహనదారులు మాత్రమే కాకుండా పాదచారులు కూడా పాటించాలి 9) లైసెన్స్ మరియు వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా వాహనం నడపవద్దు 10) కండీషన్ సరిగా లేని వాహనాలను నడపకండి 11) వాహనాలను నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే పార్క్ చేయాలి 12) అతివేగం ప్రమాదకరమని గమనించండి-నెమ్మదించడం ప్రతిఫలం 13) పరిమితికి మించిన ఆటోలలో ప్రయాణికులను అనుమతించవద్దు 14) జాతీయ రహదారులపై ఆటోలు ప్రయాణించడం నిషేధం 15) పాఠశాల బస్సులో పరిమితికి మించి విద్యార్థులను అనుమతించవద్దు 16) పాఠశాల బస్సు మంచి స్థితిలో ఉందని భావించినప్పుడు మాత్రమే ఉపయోగించాలి 17) పాఠశాల బస్సుకు మంచి అర్హత కలిగిన డ్రైవర్‌ను మాత్రమే ఉపయోగించాలి 18) స్కూల్ బస్సు యజమానులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి 19) మైనర్‌లు వాహనం నడపడానికి అర్హులు కాదు ఇలా వారు పలు సూచనలు చేశారు.

# గుండె ధైర్యానికి చిరునామా పరిటాల రవి.. జెట్టి కుసుమ కుమార్

## నిజాంపేటలో ఘనంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు..



హైదర్ నగర్ మేజర్ న్యూస్ : పరిటాల రవి వ్యక్తి కాదు వ్యవస్థ అని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ అన్నారు. శుక్రవారం నిజాంపేట వీఎస్ హోమ్స్ గ్రౌండ్‌లో పరిటాల రవి వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పరిటాల అని అన్నారు. ఆయన అడుగు జాడల్లో నేటి తరం నేతలు పయనించాలన్నారు. పరిటాల జీవితం ఎత్తుపల్లాలలో కొనసాగినా చివరి వరకు నమ్ముకున్నవారికి అండగా నిలవడమే కాకుండా వారికోసం ఎంతవరకైనా వెళ్ళేవాడన్నారు. కొంతమంది మాత్రమే చరిత్రలో అజరామంగా నిలిచిపోతారని, అలాంటి మహనీయుల్లో పరిటాల ముందు వరుసలో ఉంటారన్నారు. రాజకీయాల్లో మంత్రిగా పనిచేసిన సందర్భంలో కూడా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగి చివరకు కుటిల రాజకీయ నాయకుల పన్నాగాలతో జీవితం త్యాగం చేశాడన్నారు. ప్రతి యేటా నిజాంపేట యూత్ అసోసియేషన్ సభ్యులు పరిటాల రవిని గుర్తు చేసుకోవడం అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించారు. అనంతరం మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బడుగు వర్గాలకు న్యాయం చేయడంలో పరిటాల ముందుండేవారని కొనియాడారు. పరిటాల బాటలో ఈ ప్రాంతవాసులు పయనించి పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఎంతమంది నాయకులు ఉన్నారని కాదని, వారిలో ప్రజల గురించి తపించే నాయకులు ఎందరున్నారనేది ముఖ్యమని ఆయన అన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించడానికి ఆయన అభిమానులు పనిచేయాలని ఆయన కోరారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ మహానేత ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన పరిటాల ఆయన ఆశయాల కోసం చివరి వరకు నిలబడ్డారన్నారు. ప్రజల కోసం జీవితాన్నే పణంగా పెట్టి పనిచేయడం అందరివల్ల కాదని, కొందరికే అది సాధ్యమవుతుందన్నారు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ధైర్యానికి మారు పేరు పరిటాల రవి అన్నారు. గుండె ధైర్యంతో ముందుకు పోయి ఎన్నో ప్రజా పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరాం మాట్లాడుతూ పరిటాల అంటే ఒక బ్రాండ్ అని ప్రతి తెలుగు వ్యక్తి అంగీకరించి తీరుతాడన్నారు. ధైర్య సాహసాలతో ముందుకు నడిచిన పరిటాల నమ్ముకున్న వారికోసం తెగించి పోరాడేవారన్నారు. తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఎదిగినా సామాన్య ప్రజానీకం సమస్యల పట్ల ఎపుడూ మరవలేదన్నారు. డాక్టర్ లీడర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మనిషి సన్నగా ఉన్నా గుండె ధైర్యంతో ప్రత్యర్ధుల గుండెల్లో వణుకు పుట్టించేవాడన్నారు. తెలుగువారు గర్వంచే ఎన్టీఆర్ అడుగు జాడల్లో పరిటాల పయనించాడన్నారు. హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవారి కోసం పరితపించే పరిటాల జీవితం తమలాంటి నేతలకు ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. కాసాని వీరేష్ మాట్లాడుతూ పరిటాల చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిటాల యూత్ అసోసియేషన్ సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ, చుండూరి అనంతయ్య చౌదరి, నేలపాటి కరుణాకర్‌రావు, కోటపాటి రమేష్, మక్కెన వెంకటరావు, అడుసుమల్లి శశి, కాకాని ఆంజనేయులు, రావూరి మౌలేశ్వరరావు, వల్లూరి సత్యప్రసాద్, గడికోట ఫణీంద్ర, అక్కినేని సుధాకర్, వలేటి కోటి, కొలికినేని శాండ్ శివ, మోరంపూడి రామక్రిష్ణ చౌదరి, సాదినేని సత్యక్రిష్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ డీ.ఎం.ఈ నీ నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు : డాక్టర్ రాజీవ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :గతంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) పదవికి రెగ్యులర్ నియామకం లేకుండా ఇంచార్జ డిఎంఈల ఆధ్వర్యంలోనే వ్యవహారాలు నడపడం వల్ల కొన్ని పరిపాలనా సమస్యలు ఉత్పన్నమయ్యాయనీ డాక్టర్ రాజీవ్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ, అర్హతలు మరియు సీనియార్టీ ఆధారంగా ప్రథమ స్థానంలో ఉన్న డాక్టర్ నరేంద్ర కుమార్‌ను రెగ్యులర్ డిఎంఈగా నియమించడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నిబద్ధతను మాత్రమే కాకుండా, మెడికల్ డిపార్ట్మెంట్‌లో పారదర్శకత, సమర్థత, మరియు స్థిరత్వాన్ని పెంచే దిశగా అడుగులని చెప్పవచ్చు అన్నారు. ఇది వైద్య రంగంలో నాణ్యతను మెరుగుపరచడానికి మరియు ఉద్యోగులలో నమ్మకాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన డీఎంఈ డాక్టర్ నరేంద్ర కుమార్ ను తన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ, పూర్తి పారదర్శకతతో రెగ్యులర్ డీఎంఈ నియామకాన్ని చేపట్టిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహకు డాక్టర్ ఎం. రాజీవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# 2025 మూడవ త్రైమాసికంలో ఇయర్ ఆన్ ఇయర్ 60% లాభాల వృద్ధిని ప్రకటించిన హెరిటేజ్ ఫుడ్స్

హైదరాబాద్, మేజర్ న్యూస్: పాలు, విలువ ఆధారిత పాల ఉత్పత్తులను అందించే ప్రముఖ పాల ఉత్పత్తుల కంపెనీ అయిన హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్, డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికానికి తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వ్యాపార పరంగా కీలకాంశాలు: పాల సేకరణలో ఇయర్ ఆన్ ఇయర్ 12.62% వృద్ధిని నమోదు చేసింది. సగటు పాల సేకరణ ధర ఇయర్ ఆన్ ఇయర్ 2.7% తగ్గి లీటరుకు రూ. 41.91కి చేరుకుంది. విలువ ఆధారిత ఉత్పత్తులు (వాప్) విభాగంలో అద్భుతమైన వృద్ధిని సాధించింది, ఆదాయంలో 17.6% పెరుగుదలను సాధించింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రాహ్మణి నారా మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వరుసగా మూడవ త్రైమాసికంలో రూ. 10000 మిలియన్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించడం పట్ల సంతోషంగా ఉన్నానని. 2025లో, మా ఆదాయం ఇయర్ ఆన్ ఇయర్ 10% పెరిగి రూ. 10,339 మిలియన్లకు చేరుకుందన్నారు. ఈ త్రైమాసికంలో రూ. 741 మిలియన్లు గా నమోదు అయిందని. ముఖ్యంగా, మా నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ 60% పెరిగి ?431 మిలియన్లకు చేరుకుందిని తెలిపారు. ఆవిష్కరణ, నాణ్యత, కస్టమర్ అనుసంధానిత పట్ల మా నిబద్ధత భవిష్యత్ సవాళ్ల ను అధిగమించేలా చేయడమే కాకుండా అభివృద్ధి చెందడానికి వీలు కల్పిస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు

# పేదల ఉపాధి లాక్కుంటున్న ప్రభుత్వం

## భారత జాతీయ లోక్ దళ్ ఆగ్రహం



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : పేదల ఉపాధిని లాకుంటున్న తెలంగాణ ప్రభుత్వం, వారిని, వారి కుటుంబాలను వీధుల్లో నిలబెడుతోందని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పార్టీ జాతీయ, కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకటరాజేశ్వర్ రావు మాట్లాడుతూ, పేద ప్రజలే లక్ష్యంగా, ఆక్రమణల పేరుతో వేలాది నివాసాలను ధ్వసం చేసిన ప్రభుత్వం, నేడు రోఫ్ ఆపరేషన్ పేరుతో జి. హేచ్. ఎం. సి. అధికారులు, పోలీసుల సహాయంతో, నగరంలోని బాగ్లింగం పల్లి చౌరస్తా, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో చిరు వ్యాపారుల దుకాణలు, టి డబ్బాలు, పండ్లు, జూస్ వ్యాపారం చేసుకునే తోపుడు బండ్లను కూల్చేసి వారికి ఉపాధిలేకుండా చేశారని పుల్లూరి విచారం వ్యక్తం చేశారు. రెక్కడితే గానీ డొక్కనిండని అల్ప జీవుల జీవన శైలిపై ప్రభుత్వం కోలుకోలేని దెబ్బతీయడం శ్రేయస్కరం కాదన్నారు. తామే డబ్బాలు, తదితర వ్యాపార వస్తువులను తొలగించుకుంటామని, పావు గంట సమయాన్ని ఇవ్వాలని, అధికారులను, పోలీసులను వేడుకున్నా, కనికరం లేకుండా ధ్వసం చేసి ఆర్ధికంగా తిరిగి నీలదొక్కుకోకుండా చేశారని ఆయన విరుచుకు పడ్డారు. ఆక్రమణలు నేరమే అయినా, ధ్వసం చేయకుండా, తొలగింపుకోసం, చిరు వ్యాపారులకు కొంత సమయం ఇచ్చి ఉంటే సబబుగా ఉండేదని పుల్లూరు అన్నారు. తక్షణమే చిరు వ్యాపారులకు మరోచోట ఉపాధి అవకాశం కల్పించి, రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దావోస్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిసిన గల్ల జయదేవ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులను మర్యాద పూర్వకంగా కలసి సమావేశమైన అమర రాజా గ్రూప్ చైర్మన్, ఎండీ జయదేవ్ గల్లా



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఇంద్రనగర్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.రాజ్ కుమార్ అకాల మరణం చెందారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సాను భూతి తెలిపారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించుకుంటానికి యజ్ఞాలు దోహదపడతాయి

## రాష్ట్ర అభివృద్ధికి మహాక్రతువు అభినందనీయం-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : లోక కళ్యాణార్థం శ్రీ సర్వ సౌభాగ్య దేవి త్రయ గీత జ్ఞాన యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో పుణ్య కార్యక్రమమని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కర్మన్ ఘాట్ లోని శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో శ్రీ మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1935వ శ్రీ సర్వ సౌభాగ్య దేవి త్రయ గీత జ్ఞాన యజ్ఞ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం శ్రీ ఓంకార ప్రణవ పతకవిష్కరణ శ్రీ మహాగణాధిపతి పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతను పెంపొందించుటకు ఈ యజ్ఞ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మహాక్రతువును నిర్వహించబడుతుందని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్లో యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించుకొనుటకు యాజమాన్యం చేస్తున్న కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మణ్ గుప్తా, శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ యజమాన్యం సూరిశెట్టి సింహయ్య, సూరిశెట్టి శ్రీనివాస్ గుప్తా, సూరిశెట్టి సురేష్ గుప్తా ,సూరిశెట్టి శశిధర్ గుప్తా, జూలూరు శ్రీనివాస్ గుప్తా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు కేపీహెచ్బీ డివిజన్లో హౌసింగ్ బోర్డ్ స్థలాలను వేలంపాట వేస్తున్నారని ప్రభుత్వ స్థలాలను అమ్మకాలు పెట్టొద్దని వాటిని అడ్డుకుంటామని ఆయన ఇటీవల హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామున మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఇంటికి చేరుకొని పోలీసులు ఆయనని హౌస్ అరెస్ట్ చేశారు.

# హైదరాబాద్‌లో 'లిటిల్ ఇండియా 2025' గ్రాండ్ ఫెస్ట్



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐహెచ్‌ఎం) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 25, 26వ తేదీల్లో 'లిటిల్ ఇండియా 2025' పేరుతో రెండు రోజుల ప్రత్యేక ఉత్సవాన్ని నిర్వహించనుంది. దేశ, విదేశీ వంటకాల స్టాల్స్, స్పోర్ట్స్ మీట్, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాండ్-అప్ కామెడీ వంటి విశేషాలనూ కలిగిన ఈ ఉత్సవంలో భారత సాంస్కృతిక వైవిధ్యం ప్రతిఫలిస్తుంది. విద్యార్థులకు కెరీర్ మార్గదర్శకత అందించేందుకు ఓపెన్ డే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రుచికరమైన వంటకాలతో పాటు వినోదభరిత కార్యక్రమాలు ఇందులో హైలైట్ కానున్నాయి. ప్రవేశం ఉచితమని, ప్రతి ఒక్కరూ పాల్గొని భారత సమగ్రతను ఆస్వాదించాలని ఐహెచ్‌ఎం ప్రిన్సిపాల్ సంజయ్ కే ఠాకూర్ కోరారు.

### జిల్లాలో అర్హత-అనుమతి-రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న

# ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: హైదరాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట ఆసుపత్రులు,క్లీనిక్‌లు,వెల్‌నెస్ సెంటర్లు, ఫిజియోథెరపి సెంటర్లు,డెంటల్ క్లినిక్‌లు,ఎక్స్ రే క్లినిక్‌లు,అల్లోపతి,ఆయూష్ క్లినిక్‌లు తప్పని సరిగ్గా విధిగా జిల్లా వైద్య,అరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్లినికల్ ఏస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ సమావేశంలో చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ప్రైవేట్ క్లినిక్‌లు,పాలీ క్లినిక్‌లు,హాస్పిటల్స్,ఫిజియోథెరపి సెంటర్లు,డెంటల్ క్లినిక్స్,ఎక్స్ రే క్లినక్ నడిపేవారు తప్పని సరిగ్గా నియమ నిబంధనలు పాటించాలని సమావేశంలో జిల్లా స్థాయి క్లినికకల్ ఏస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కమిటీ సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆయుర్వేద,యునాని,హోమియో,సిద్ధయోగ,నేచురో ఎతివంటి అన్ని ఆసుపత్రులు,క్లినిక్‌లుకూడా తప్పని సరిగ్గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అనుమతి రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు మొదటి విడతగా రూ.50వేలు జరిమానా విధించి,చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హత,లేకుండా అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రిలను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు తమ పరిధిలో ప్రత్యేక సర్వే క్షేత్రస్థాయిలో నిర్వహించిన అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ పొందుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల పేషంట్ల వివరాలు, అందించిన వ్యాధుల చికిత్స, అందిస్తున్న అన్ని సేవలు, డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది వివరాలను హెచ్‌ఎంఐ ఎస్‌పోర్టల్‌లో ప్రతి నెల నమోదు చేయాలన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ గడువు అయిపోయిన 28 ప్రైవేట్ ఆసుపత్రులకు షోకాజ్ నోటీసులు ఇచ్చి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలన్నారు. రోగులనుంచి అధిక రేట్లు వసూలు చే యరాదని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అర్హత కలిగిన డాక్టర్లు మాత్రమే విధులు నిర్వహించాలని,ఏమాత్రం నిబంధనలను ఉల్లంఘించిన వెంటనే ఆసుపత్రి గుర్తింపును రద్దు చేయబడుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నూతన సంవత్సర క్యాలండర్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరివన్ పలాని,అడిషనల్ డి.సి.పి. మనోహర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జె. వెంకటి, ఐ.ఎం.ఏ.అధ్యక్షులు డా. రంగ్ అబ్రాఇ, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు ,సీనియర్ పబ్లిక్ హెల్త్ అధికారులు,మాస్ మీడియా అధికారి జక్కుల రాములు,,డిప్యూటీ డెమో ఆంజయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు?

- పట్టించుకోని అధికారులు
- అడిగిన వారిపై దౌర్జన్యం
- లీడర్ల పేర్లు చెప్పుకుంటూ డబ్బులు వసూలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యంతో సర్కారు ఆదాయాన్ని వెండి పడుతుంది. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని మనసురాబాద్ డివిజన్ పరిధిలోని బొమ్మల గుడి ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూ ఉన్నాయి. ఈ విషయం అధికారుల దృష్టిలో ఉన్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కాలనీ అధ్యక్షుడిగా ఉన్న వారు స్థానిక కార్పొరేటర్ పేరు చెబుతూ నిర్మాణాల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణం చేపట్టే వారి వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీయగా, తమ కాలనీ అధ్యక్షుడికి మూటలు ముట్ట చెప్పామని ఏదైనా ఉంటే అతడే చూసుకుంటాడని చెప్పడం గమనార్హం.

**అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టని అధికారులు..**

మనసురాబాద్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీ తో పాటు బొమ్మల గుడి వద్ద అక్షర స్కూల్ ఎదురుగా ఉన్న మెయిన్ రోడ్ ని ఆనుకొని ఒక వ్యక్తి అక్రమంగా నిర్మాణం చేపట్టాడు. నిర్మాణానికి పర్మిషన్ లేకుండానే కట్టడం ప్రారంభించడంతో ఈ విషయాన్ని స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కానీ వారు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఈ విషయంలో అధికారుల చేతులు చనిపోయారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం విషయమై స్థానిక ప్రజలు సంబంధిత యజమాని అడుగగా, తాను కాలనీ అధ్యక్షుడికి డబ్బులు విచారణ ఏదైనా ఉంటే అతడే చూసుకుంటాడని మీరెవరు నన్ను అడగడానికి అంటూ దౌర్జన్యానికి దిగాడు. దీంతో స్థానిక ప్రజలు సంబంధిత కాలనీ అధ్యక్షుడిని అడుగగా తనకు స్థానిక కార్పొరేటర్ తెలుసని, మా చుట్టమే అని మీరు ఎవరైనా ఎదురు మాట్లాడితే మిమ్మల్ని ఇక్కడ ఉండకుండా చేస్తానని బెదిరింపులకు దిగుతున్నాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై, లీడర్ల పేర్లు చెప్పు వసూళ్లకు పాల్పడిన అధ్యక్షుడిగా పైన కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆలయాలు...

# ఆధ్యాత్మికతకు నెలవు

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆధ్యాత్మికతకు నెలవు ఆలయాలు అని, ఆధ్యాత్మికంగా భారతదేశం చాలా గొప్పదని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఆయన మల్కాజిగిరి పోలీసు స్టేషన్ మెయిన్ రోడ్డులోని ఆంజనే యస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నేతల ఆహ్వానం మేరకు ఆయన ఆలయంలో 'గడప' ఏర్పాటు పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ...మల్కాజిగిరి అంటేనే ఆలయాలకు ప్రసిద్ధి అన్నారు. పాత మల్కాజిగిరిలో ఎన్నో ఏళ్ళనాటి అతి పురాతనమైన ఆంజనేయ ఆలయాన్ని అందరూ కలిసి అభివృద్ధి చేసుకోవడం, ఈ రోజు గడప నిర్మాణ పనులకు తనను ఆహ్వానించి ప్రారంభించుకోవటం తనకెంతో సంతోషకరమన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయాలు ఎన్నో భక్తులు విశ్వాసాన్ని, ఆ ద ా బి వ ా ా ల న చూరగొన్నాయన్నారు. ఎంతో ప్రసిద్ధి పొందిన ఇలాంటి పురాతన ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆంజనేయ ఆలయం పురోభివృద్ధికి తన వంతు సహకారం అందచేస్తానని ఆయన తెలిపారు. అదే విధంగా ఇంకా మరి కొందరు దాతలు స్పందించి తమకు తోచినంత విరా ళాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికుడు,బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో-కోశాధికారి జీడి.బాల చందర్ గౌడ్ తన వంతుగా ఆలయ ధర్మశాల నిర్మాణానికి విరాళాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, ప్రముఖ సంఘ సేవకులు మండలి రాధాకృష్ణ యాదవ్, పెద్దలు చింతల మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు వెంకూ, ఎస్‌ఆర్ ప్రసాద్, ఇందిర ప్రియదర్శిని, బీజేపీ జిల్లా కో-కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్, చింతకుంట విఠోభా, బక్క నాగరాజు, కాంగ్రెస్ నేతలు వెంకటేష్ యాదవ్, బికె శ్రీని వాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, సత్యనారా యణ, విజయ్, శోభన్ బాబు ముదిరాజ్, నాగేష్, సిరిగిరి రాజు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



### హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులతో

# నియోజకవర్గాల ఇన్‌చార్జిల భేటీ



చార్మినార్, మేజర్ న్యూస్: రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి శశి యాదవ్ అద్వీర్యంలో హైదరాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుల భేటీ జరిగింది. ఈ కార్యక్రమంలో బహదూర్పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకాత్పురా నియోజకవర్గాల ఇంచార్జీలైన పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, బోయ నగేష్, కె. రవి రాజ్ ముఖ్య అతిధులుగా పాల్గొని నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకి దిశా నిర్దేశం చేశారు. మొదట నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులకి శాలువ కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ విభాగం కాంగ్రెస్ పార్టీ కి వెన్నుముక్క లాంటిదని, ప్రజ సమస్యలలో యువజన కాంగ్రెస్ నాయకులూ చురుగ్గా పాల్గొని వారి సమస్యలు తెలుసుకుంటూ, తీర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలకి ఒక్క వారధిల పని చెయ్యాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులూ రాహుల్ సుతారం - చార్మినార్ అసెంబ్లీ ప్రెసిడెంట్ , అబ్దుల్ ఫైయజ్ - బహదూర్పురా అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి యాదవ్ - యకుత్పురా అసెంబ్లీ ప్రెసిడెంట్, మజీద్ పశ, జిల్లా ఉపాధ్యక్షుడు , జిల్లా ప్రధాన కార్యదర్శులు పవన్ కళ్యాణ్ యాదవ్, ఇబ్రహీం, రాహుల్ గౌడ్, మనోహర్ చారి, లడ్డు పటేల్, నియోజిక ఉపాధ్యక్షులు భాను యాదవ్, నర్సింహా, శ్యామ్ సింగ్, కార్తీక్, సందీప్, దినేష్, శివానంద, సయెద్ అక్బర్ హుస్సేన్, సాయి కిరణ్ జిల్లా ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి నివాళులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: నాయీ బ్రాహ్మణ ముద్దుబిడ్డ,బీహార్ మాజీ ముఖ్యమంత్రి,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న కర్పూర ఠాకూర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం గుడిమల్కాపూర్ మార్కెట్ బాలాజీనగర్ లోని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ ఆద్వర్యంలో 101 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా పాల్వాయి శ్రీనివాస్ నాయీ ప్రత్యేకంగా క ర్పూర ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం పాల్వాయి శ్రీనివాస్ నాయీ మాట్లాడుతూ కర్పూర ఠాగూర్ తన జీవిత కాలంలో బడుగు,బలహీన వర్గాల పేదల సంక్షేమంకోసం అహర్నిశలు పాటుపడ్డారని,బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికి, భారత రత్న అవార్డును అందుకున్నప్పటికి, ఆయనలో ఏమాత్రం అహంభావం ఉండేదికాదని, పేద,మధ్యతరగతి ప్రజలంటే ఆయనకు ఎంతో ప్రాణమని,చివరివరకు ఆయన బడుగు,బలహీన వర్గాలకోసం అహర్నిశలు పాటుపడ్డ గొప్ప నేత నాయీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించడం ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల,గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జి. శ్రీనివాస్, బండ్లగూడ జాగీర్ అధ్యక్షులు ఎం. ప్రభాకర్,ఉపాధ్యక్షులు ఎం. నవీన్,ఎం. శ్రీధర్,ప్రధాన కార్యదర్శులు ఎం. సుధాకర్,ఎం. యదేశ్,కోశాధికారి ఎం. రాకేష్,ఎం..మణికంఠ, సంయుక్త కార్యదర్శిలు ఎం. అనిల్,ఎం.విష్ణు, సభ్యులు సి.రాజు ,ఎం. సునీల్, ఎం. భీమ్‌రావు, కోటమరాజు,ఎం. సాయి ప్రభు,ఎం.శ్రీను,ఎం. శంకర్,ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొని,కర్పూర ఠాగూర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# తెలుగు రాష్ట్రాల్లో స్టూడెంట్ ట్రైబ్ ఆధ్వర్యంలో ద అల్టిమేట్ టాలెంట్ హంట్

- గ్రాండ్ ఫినాలెలో విజేతగా నిలిచిన నెల్లూరు సుమంత్ రైడర్స్,
- కార్యక్రమానికి హాజరైన నాగచైతన్య, అల్లు అరవింద్, ఫరియా అబ్దుల్లా




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యార్థి సంఘం స్టూడెంట్ ట్రైబ్ జనవరి 23న హైదరాబాద్‌లోని ప్రఖ్యాత శిల్పకళావేదికలో స్టూడెంట్ ట్రైబ్ గాట్ - ది అల్టిమేట్ టాలెంట్ హంట్ గ్రాండ్ ఫినాలేను నిర్వహించింది. ద్వితీయ, తృతీయ శ్రేణి కళాశాలలతో సహా అన్ని స్థాయి ల్లోని విద్యార్థులకు అవకాశాలను కల్పించడంలో స్టూడెంట్ ట్రైబ్ నిబద్ధత కనబరిచింది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన యువత ఒకే వేదికపైకి వచ్చి, వారి సృజనాత్మకత, అభిరుచి, నైపుణ్యాలను ప్రదర్శించారు.

హేమచంద్ర, శాండిల్య పీసపాటి, సాయిశ్రీచరణ్, హర్షిత తోట, తేజేష్ వీరలతో కూడిన ప్యానెల్ అసాధారణ ప్రతిభ చూపిన యువత నుంచి విజేతలను ఎంపిక చేసింది. ఈ పోటీలో వివిధ కేటగిరీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు . గ్రూప్ డాన్స్ విభాగంలో నెల్లూరుకు చెందిన సుమంత్ రైడర్స్ విజేతగా నిలిచి రూ.50 వేల నగదు బహుమతిని అందజేశారు. మిమిక్రీ కేటగిరీలో వరంగల్ కు చెందిన శివ రోహిత్ రూ.30 వేల నగదు బహుమతితో మొదటి రన్నరప్‌గా నిలవగా, ఇన్ స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగంలో నెల్లూరుకు చెందిన షాలోమ్ రూ.20 వేల నగదు బహుమతితో రెండో రన్నరప్ బహుమతిని గెలుచుకున్నారు. విజేతలందరికీ కలిపి నగదు బహుమతులతో పాటు రూ.2 లక్షల విలువైన వస్తువులను అందజేశారు.

ఈ సందర్భంగా స్టూడెంట్ ట్రైబ్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీ చరణ్ లక్కరాజు మాట్లాడుతూ..“ స్టూడెంట్ ట్రైబ్ గాట్ కేవలం టాలెంట్ హంట్ మాత్రమే కాదని నిరూపించింది. ఇది విద్యార్థులు కనెక్ట్ అవ్వడానికి, ఎదగడానికి, తమ కలలు నెరవేర్చుకునే దిశగా సాహసోపేతమైన అడుగులు వేయడానికి ఒక వేదిక. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉందని స్టూడెంట్ ట్రైబ్ నమ్ముతోది. అది గుర్తింపు పొందడానికి అర్హమైనది. ఈ కార్యక్రమం యువ సాధకులు ముందడుగు





వేయడానికి, తమ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి, వెలుగొందడానికి ప్రేరణగా నిలుస్తుంది. సృజనాత్మకత, ఆకాంక్ష, కమ్యూనిటీ కలిసి అన్ని నేపథ్యాల విద్యార్థులను శక్తివంతం చేసే ఒక వేదికను సృష్టించినందుకు మేము గర్విస్తున్నామని చెప్పారు.విద్యార్థుల ఎదుగుదల, సృజనాత్మకతను పెంపొందించడంలో స్టూడెంట్ ట్రైబ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పోటీకి మించి, యువకులు తమ సామర్థ్యాన్ని అన్వేషించడానికి, గుర్తింపు పొందడానికి, తమ కలల వైపు సాహసోపేతమైన అడుగులు వేయడానికి ఇది ఒక అవకాశం. నాగచైతన్య, అల్లు అరవింద్, ఫరియా అబ్దుల్లాతో పాటు హాజరైన అతిథులందరూ ఈ కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని అందించారు. ఈ వేడుకలో ద డెక్కన్ ప్రాజెక్ట్ వారి అద్భుతమైన కచేరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

# అపోలో హాస్పిటల్స్ ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభం



హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఫుట్ %డ% ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం ఫుట్, మడమ సమస్యలతో పాటు డయాబెటిక్ ఫుట్, న్యూరోపతి, చార్కొట్ ఫుట్ రీకన్స్ట్రక్షన్ వంటి క్లిష్ట సమస్యలకు ఆధునిక పరికరాలతో చికిత్స అందిస్తుంది. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ డయాబెటిక్ ఫుట్ సర్జన్స్ అధ్యక్షుడు డాక్టర్ వేణు కవర్తపు, కన్సల్టెంట్ సర్జన్ డాక్టర్ వరుణ్ కొమ్మలపాటి పాల్గొన్నారు. డాక్టర్ వేణు మాట్లాడుతూ, “మధుమేహ రోగుల కదలికలు మెరుగుపరచడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు. అపోలో సీఈవో వీ తేజస్వి రావు మాట్లాడుతూ, “ఈ కేంద్రం హైదరాబాదును అడ్వాన్స్‌డ్ ఫుట్ %డ% ఆంకిల్ కేర్ హబ్‌గా తీర్చిదిద్దుతుంది” అని తెలిపారు.

# భాగ్యనగరంలో అందుబాటులోకి అత్యాధునిక న్యూరో సంబంధిత వైద్య సేవలు

- రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ (RINS) ప్రారంభం
- ఒకే చోట నిపుణులైన వైద్య బృందం, అత్యుత్తమ వైద్య సదుపాయాలు
- 50 సంవత్సరాల పైగా అనుభవం ఉన్న డా. జె.ఎం.కె.మూర్తి ఆధ్వర్యంలో
- ముఖ్య అతిథిగా పాల్గొన్న నిమ్స్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రాజారెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు న్యూరో సంబంధిత అత్యుత్తమ వైద్య చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. రెనోవా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్’ ను రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ప్రారంభించింది. బంజారాహిల్స్, రోడ్ నంబర్ 12లో ఉన్న రెనోవా సెంచరీ హాస్పిటల్‌లో ఈ కొత్త న్యూరో బ్లాక్ ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యూరో సర్జన్, నిమ్స్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రాజారెడ్డి చేతుల మీదుగా ఈ న్యూరో బ్లాక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన డా. డి.రాజారెడ్డి, ఇలాంటి అత్యాధునిక న్యూరో సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించే అవకాశం రావడం తనకు గౌరవమని చెప్పారు. తాను 1967 నుంచి ప్రాక్టీస్ చేస్తున్నాని, ప్రపంచంలో చాలా దేశాలు తిరిగి చాలా ఆసుపత్రులు చూశానని, వాటన్నిటికంటే ఉత్తమ సాంకేతికత, పరికరాలను %=×చీూ%లో చూలిస్తున్నానని వెల్లడించారు. ఇక్కడ అత్యుత్తమ వైద్య సదుపాయాలు ఉన్నాయని చెప్పిన డా. డి.రాజారెడ్డి, బ్రెయిన్ ట్యూమర్లు, న్యూరో సర్జరీలు, వెన్నెముక సమస్యలకు మాత్రమేగాక చాలా ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. నాడీ చికిత్సల్లో సరికొత్త విధానం ఇక్కడ లభ్యమతుందని, ఇప్పటి వరకు తాను చూసినవాటిలో ఇది చాలా ప్రత్యేకమైనదని వివరించారు. తమ ఆసుపత్రి లో వైద్య సదుపాయాలు మాత్రమే కాకుండా, డాక్టర్లు కూడా అత్యంత నిపుణులని చెప్పిన డా. డి.రాజారెడ్డి, వీళ్లంతా తనకు గత 30 సంవత్సరాలుగా తెలుసన్నారు. న్యూరాలజీ విభాగం, న్యూరో రేడియాలజీ విభాగం, ఆంకాలజీ విభాగాల్లో ఉత్తమ వైద్య సదుపాయాలు, సేవలు ఇక్కడ అందుతున్నట్లు తాను గమనించానన్నారు. ఇలాంటి ఒక వైద్య సేవల కేంద్రం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన డా. డి.రాజారెడ్డి, ప్రజలు భరించగలిగే ఖర్చుతో వైద్య సేవలు పొందవచ్చని భరోసా ఇచ్చారు.

రెనోవా హాస్పిటల్స్, ఎండీ %డ% సీఈవో డా. శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ, ఇతర ఆసుపత్రులు ఎలాంటి వైద్య సేవలపై దృష్టి పెట్టలేదో, తాము వాటిపై దృష్టి పెట్టినట్లు చెప్పారు. అందులో భాగంగా, మధ్య స్థాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు, కేన్సర్ చికిత్సలు, నాడీ సంబంధిత చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. న్యూరో సైన్సెస్‌లో నైపుణ్యం, నాణ్యత ఉన్న వైద్యులు హైదరాబాద్‌లో చాలా తక్కువ మంది ఉన్నారన్న డా. శ్రీధర్ పెద్దిరెడ్డి, వాళ్లందరినీ ఒకేచోట చేర్చి మంచి వైద్య సేవలు అందించేందుకు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తమ దగ్గర దాదాపు 10 మంది స్పెషలిస్టులు ఉన్నారని తెలిపారు. వీళ్లందరి సహకారంతో నాడీ చికిత్సల్లో అవసరమైన అన్ని వైద్య సేవలను ఒకేచోట అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. అన్ని ఆధునిక సదుపాయాలను ఒకచోట చేర్చామన్నారు. నేర్చుకోవాలనుకునే తపన ఉన్న వైద్యులకు కూడా డా. శ్రీధర్ పెద్దిరెడ్డి ఆహ్వానం పలికారు. వైద్యులు %=×చీూ%కు వచ్చి, నైపుణ్యం పెంచుకుని, ఇతర ఆసుపత్రుల్లో సేవలు అందించవచ్చన్నారు. తాము అందించే నైపుణ్యంతో కూడిన వైద్య సేవలు అన్ని ఆసుపత్రుల్లోనూ అందాలన్నది తమ ఆకాంక్షగా చెప్పారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ ఆఫ్ న్యూరాలజీ డా. జె.ఎం.కె.మూర్తి, రెనోవా ఇన్సిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ (%=×చీూ%) బ్రౌచర్‌ను ఆవిష్కరించారు.

గుండెపోటు, మూర్ఛ, పార్కిన్సన్స్ వ్యాధి, మల్టిపుల్ స్క్లెరోసిస్, న్యూరోపతి, తలనొప్పి వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం ప్రత్యేక క్లినిక్‌లు నిర్వహించబడతాయి.తమ ఆసుపత్రి అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సాంకేతికత ద్వారా రెనోవా సెంచరీ హాస్పిటల్స్ వైద్య రంగంలో తన నిబద్ధతను చాటుకుంటోందన్నారు.

ఈ కార్యక్రమంలో డా. జె.ఎం.కె.మూర్తి, చీఫ్ ఆఫ్ న్యూరాలజీ, డా.బి.కె.ఎస్.శాస్త్రి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, కార్డియాక్ సైన్సెస్ చైర్మన్, డా.వై మురళీధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ మరియు హెచ్.వో.డి - న్యూరాలజీ విభాగం, డా. టి వి రామ కృష్ణ మూర్తి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా. సయ్యద్ అమీర్ బాషా పస్పల, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా. లలిత పిడపర్తి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డా. శుభేందు పరిదా, కన్సల్టెంట్ డయాగ్నస్టిక్ %డ% ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజిస్ట్, డా. అభినయ్ కుమార్ గట్టు, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డా. విష్ణు వర్ధన్ ఎ, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా. ఆర్ ఫణిరాజ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, డా.నాగ రాజు రెడ్డిచెర్ల, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, శ్రీ రవీంద్రనాథ్ గరగ, రెనోవా గ్రూప్ అఫ్ హాస్పిటల్స్, శ్రీ కృష్ణ, రెనోవా సెంచరీ హాస్పిటల్స్ లతో పాటూ పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# అశోక వన్ మాల్‌లో గణతంత్ర దినోత్సవ భారీ తగ్గింపు ధరలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వారం రోజుల పాటు జరిగే షాపింగ్ అద్భుతం అయిన గ్రాండ్ రిపబ్లిక్ డే సేల్ కోసం అశోక వన్ మాల్ సిద్ధమవుతోంది. ఈ సేల్ జనవరి 26, 2025 వరకు జరుగనుంది. కొనుగోలుదారులు ప్రముఖ బ్రాండ్లపై 50శాతం వరకు తగ్గింపులను ఆస్వాదించవచ్చు. కుటుంబాలు మరియు షాపింగ్ ప్రియుల కోసం రూపొందించిన ప్రత్యేకమైన డీల్‌లను అన్వేషించవచ్చు.రిపబ్లిక్ డే సేల్, కేవలం పొదుపు గురించి మాత్రమే కాదు, ఇది పూర్తి షాపింగ్ అనుభవం. పరిమిత-సమయ తగ్గింపులు మరియు ప్రత్యేక ఆఫర్‌లను అందించే ప్రీమియం బ్రాండ్‌లతో సందర్శకులు ఫ్యాషన్, ఉపకరణాలు, ఆహారం , పానీయాలు, ఎలక్ట్రానిక్స్ మరియు మరిన్నింటి యొక్క అద్భుతమైన మిశ్రమాన్ని అన్వేషించవచ్చు. రిపబ్లిక్ డే-నేపథ్య అలంకరణలతో మాల్ అందంగా అలంకరించబడింది, ఇది పండుగ స్ఫూర్తిని పెంచుతుంది మరియు అన్ని వయసుల సందర్శకులకు షాపింగ్‌ను మరింత ఆనందదాయకంగా చేస్తుంది.మరపురాని షాపింగ్ అనుభవాన్ని అశోక వన్ మాల్ అందిస్తుంది, సాటిలేని డిస్కౌంట్లు, ఉల్లాసమైన వాతావరణం మరియు అగ్రశ్రేణి బ్రాండ్ ల భాగస్వామ్యాన్ని ఇది మిళితం చేస్తుంది. సందర్శకులు నిజంగా చిరస్మరణీయమైన షాపింగ్ ఫెస్టివల్ ను ఇక్కడ పొందవచ్చు.ఈ సందర్భంగా అశోక డెవలపర్స్ మరియు బిల్డర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ - “రిపబ్లిక్ డే సేల్ (మీకు ఇష్టమైన బ్రాండ్లపై 50 శాతం వరకు తగ్గింపు) నిర్వహించడం మాకు సంతోషంగా ఉంది, ఇది మా కస్టమర్లకు అద్భుతమైన డీల్స్ మరియు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. వాణిజ్యం యొక్క వేడుక, ఈ కార్యక్రమం. అశోక వన్ మాల్‌లో పండుగ మరియు ఆకర్షణీయమైన వాతావరణాన్ని సృష్టిస్తూనే షాపర్లకు అత్యుత్తమ బ్రాండ్‌లను సాటిలేని ధరలకు అందిస్తుంది”అని అన్నారు.



బంజర హిల్స్ కు చెందిన మస్రత్ మినాజ్ కి గ్యాస్ట్రో సమస్య వల్ల మైత్రి హాస్పిటల్ మెహదీపట్నం లో ఆపరేషన్ చేయడం జరిగింది. వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున 60,000/- రూపాయల సీ. ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్, ధనరాజ్ రాథోడ్, భీమ్ రావు తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# భారతదేశంలోనే అతిపెద్ద పెట్ ఎక్స్‌పో
# జనవరి 31 నుండి హైటెక్స్‌లో కిడ్స్ ఫెయిర్

**కిడ్స్ బిజినెస్ కార్నివాల్ అనే రెండు ఎక్స్‌పోలతో నిర్వహించబడనుంది**



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మూడు ఆసక్తికరమైన ఎక్స్‌పోలు--భారతదేశంలో అతిపెద్ద పెట్ ఎక్స్‌పో-పెటెక్స్; జనవరి 31 నుండి ఫిబ్రవరి 2 వరకు మూడు రోజుల పాటు కిడ్స్ ఫెయిర్, తొలి కిడ్స్ బిజినెస్ కార్నివాల్ జరగనుంది. హైటెక్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో హైటెక్స్ బిజినెస్ హెడ్ టిజి శ్రీకాంత్ మాట్లాడుతూ, పెటెక్స్, కిడ్స్ ఫెయిర్, కిడ్స్ బిజినెస్ కార్నివాల్‌తో పాటు భారతదేశంలోని ప్రధాన పెట్ ట్రేడ్ ఫెయిర్ కూడా నడుస్తుందని అన్నారు. కార్నివెల్ మద్దతుతో, పెటెక్స్ 60-ప్లస్ ఎగ్జిబిటర్లను కలిగి ఉంటుంది. కొంతమంది ఎగ్జిబిటర్లు టర్కీ, చెక్ రిపబ్లిక్, జపాన్, సింగపూర్, జర్మనీ వంటి వివిధ దేశాల నుండి వచ్చారు. ఇది పెంపుడు జంతువుల తల్లిదండ్రులు, పెంపుడు జంతువుల ప్రేమికులు, ఔత్సాహికులను ఒకచోట చేర్చుతుంది. సందర్శకులు ప్రదర్శనలో 70-ప్లస్ రకాల అలంకారమైన చేపలు, గుర్రాలు, పక్షులు, అంతర్జాతీయ పిల్లుల ఛాంపియన్‌షిప్, కుక్కల ఫ్యాషన్ షో, 9 స్కూల్ ద్వారా కుక్కలా యొక్క చురుకుదనం విధేయత ప్రదర్శనలు, స్కూపీ స్క్రబ్ ద్వారా కుక్కల కోసం ఉచిత బేసిక్ గ్రూమింగ్ మున్నగునవి సందర్శించవచ్చును. క్యాట్ ఛాంపియన్‌షిప్‌ను ఇండియన్ క్యాట్ క్లబ్ నిర్వహిస్తుంది. ఇందులో 200-ప్లస్ రకాల పిల్లులు ఉంటాయి. కొన్ని అరుదైన జాతులలో మైనేకూన్ (ప్రపంచంలో అతిపెద్ద-పరిమాణ పెంపుడు పిల్లిగా పరిగణించబడుతుంది) ఉన్నాయి. ఇవి చాలా పొడవాటి చెవులు, మందపాటి బరువైన పొరలతో శరీరాన్ని కలిగి ఉంటారు. వీటి ధర రూ.1.1 లక్షల నుంచి 2 లక్షల వరకు ఉంటుంది. మరొక అరుదైన జాతి బ్రిటిష్ చిన్న జుట్టు పిల్లి . ఈ జాతి భారతదేశంలో పెరుగుతున్న జాతి. ఈ జాతులు ప్రత్యేకమైన పూర్తి బుగ్గలతో చిన్న, మందపాటి బొచ్చు గల పిల్లులు. వాటిలో చాలా వరకు నీలం రంగులో రాగి-రంగు కళ్లతో ఉంటాయి. దీని ధర రూ.80,000 నుంచి రూ.1.5 లక్షల వరకు ఉంటుంది. అక్షయకల్ప ఆర్గానిక్ కిడ్స్ ఎక్స్‌పో యొక్క 17వ ఎడిషన్‌కు మద్దతు ఇస్తుంది మరియు 60 మందికి పైగా ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటున్నారు. ఇది పిల్లలు, కెరీర్‌లు, వ్యక్తిత్వ వికాసం మరియు కార్యకలాపాలకు సంబంధించిన ఉత్పత్తులు, సేవలను తెలియజేస్తుంది. మొదటిసారిగా కిడ్స్ బిజినెస్ కార్నివాల్ ఫిబ్రవరి 1, 2 తేదీల్లో నిర్వహించబడుతోంది. దీనికి మేరు ఇంటర్నేషనల్ స్కూల్ మద్దతు ఇస్తుంది. ఇది పిల్లల వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రదర్శిస్తుంది. ఇది వ్యాపార ప్రణాళిక పోటీ, ఉత్పత్తుల ప్రదర్శన మొదలైనవి కలిగి ఉంటుంది. ఎలక్ట్రానిక్స్‌లో కార్డ్ గేమ్ వంటి పిల్లల ఉత్పత్తులు, సేవల యొక్క ఆసక్తికరమైన క్రియేషన్‌లు, ఆవిష్కరణలు; (మీరే చేయండి) రోబోటిక్ ప్రాజెక్ట్‌లు, పెబుల్ ఆర్ట్, గేమ్స్; అయస్కాంత బుక్‌మార్క్‌లు, విద్యార్థులచే రచించబడిన పుస్తకాలు, చేతితో తయారు చేసిన కొబ్బరి చిప్పల ఉత్పత్తులు మొదలైనవి. 90 మంది కిడ్‌ప్రెన్యర్లు పాల్గొంటారని భావిస్తున్నారు. కిడ్స్ రన్ 4, 2, 1 వంటి మూడు విభిన్న రన్ కేటగిరీలుగా నిర్వహించబడుతుంది. ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటలకు గిగ్లెమగ్ నిర్వహిస్తుంది.

# మౌలాలిలో ప్రోటోకాల్ పాటించరా?

**● అభివృద్ధి పనులు ప్రారంభించడానికి మీరెవరు..? ● కార్పొరేటర్ సునీత యాదవ్ ఫైర్**

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రజల చేత ఎన్నుకున్న కార్పొరేటర్ నేనుండగా.., మీరెం దుకు మీ పనులు మానుకుని వచ్చి కాలనీల లో కొబ్బరికాయలు కొడుతున్నారు? మౌలాలిలో చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎవ్వరూ ప్రోటోకాల్ పాటించరా..? కార్పోరేటర్ హక్కులను హారిస్తూ ఎవరిష్టం వచ్చినట్లు వారొచ్చి కాలనీలలో భూమి పూజ కార్యక్రమాలు చేస్తున్నా, జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఏమీ పట్టించుకోరా? మీరు ఏమైనా మీ జేబులోని సొంత డబ్బు లను అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తే, కొబ్బరి కాయలు కొట్టుకోండి..కానీ, జీహెచ్‌ఎం సీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పను లకు మీరు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిం చడమేమిటి...? మీరు ఏమైనా ప్రజల చేత ఎన్నికైనా కార్పొరేటరా...? మీకు ఆ హక్కు ఎక్కడిదని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఓ రేంజ్ లో పలువురిపై ఫైర్ అయ్యారు. శుక్రవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆండాల్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ..డివిజన్ కార్పొరేటర్ గా తాను కాలనీలో పర్యటించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో తాను, ఆయా అభివృద్ధి పనులు నిమిత్తం జీహెచ్‌ఎంసీ అధికారులకు ప్రతిపాదనలు పంపి, వారి సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని వస్తే, ఇటీవల కొందరు నాయ కులు కాలనీలలో పర్యటిస్తూ కొబ్బరి కాయ లు కొట్టి తామే ఈ పనులు చేపట్టామని, తమ నేత సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలన అంటూ కాలనీలలో ప్రారంభోత్సవాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నా రు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచు కోని ఆండాళ్ నగర్ కాలనీలో తాను కార్పొరే టర్ గా గెలిచిన తరువాత వారి సమస్యల ను తెలుసుకోవడంతో పాటు, కాలనీ వాసు లు తనకి వినతిపత్రం అందచేస్తే స్పందించి తగిన నిధులు మంజూరు చేయించానన్నారు.

ఆయా అభివృద్ధి పనులను ప్రత్యేక శ్రద్ధతో శరవేగంగా పూర్తి చేయిస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల వాసుల కోరిక మేరకు అభి వృద్ధి పనులు చేపట్టడానికి కార్పొరేటర్ గా తాను ఉన్నానని, అధికారుల చుట్టూ తిరిగి నిధులు శాంక్షన్ చేసి తీసుకొస్తే, వివిధ పార్టీల నాయకులు పోటీలు పడి వచ్చి తగుదునమ్మ అంటూ కొబ్బరి కాయలు కొట్టడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాధనంతో చేపడుతు న్న ఏ పనైనా స్థానిక ప్రజాప్రతినిధి మాత్రమే ప్రారంభించాలని, అది డివిజన్ మొదటి పౌరురాలైన కార్పొరేటర్ గా తనకు ఉన్న హక్కు అన్నారు. తనకున్న హక్కును ఎవరైనా ఉల్లంఘించి తన పనులలో జోక్యం చేసుకోవద్దన్నారు. రాజ్యాంగం మీద కనీస అవగాహన లేని వాళ్ళు



ఇకనైనా ఇది తెలుసుకుంటే మంచిదన్నారు. డివిజన్ లో మహిళ కార్పొరేటర్ కి గౌరవం ఇవ్వలేని వాళ్ళు, జీవితంలో ప్రజాప్రతినిధులు, నాయ కులు కాబోరన్నారు. ఇదిలా ఉంటే మరి కొందరు ఫెడరేషన్ అని ఒకటి పెట్టుకుని ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని, ఇలానే ప్రవర్తిస్తే వారిని ప్రజలు చీత్కరించుకుంటార న్న విషయం తెలుసుకోవాలని సూచించారు.

మీ సొంత డబ్బులతో మీ జేబులోని పైసలతో అభివృద్ధి పనులు చేస్తే, మీరు కొబ్బరికాయ కొట్టవచ్చు. పబ్లిక్ పైసలతో చేసే పనులను ప్రారంభించడానికి మీరెవరు..?మీకు ఎలాంటి హక్కు లేదని, ఇకనైనా మీ పద్ధతి మార్చుకో వాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఆండాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ ప్రకాష్, తిరుమల, పెద్ద ఎత్తున మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# ఆరోగ్యానికి స్పోర్ట్స్ ఎంతో అవసరం

హయత్ నగర్, మేజర్ న్యూస్: మనిషి శారీరక, మాన సిక అవసరానికి స్పోర్ట్స్ ఎంతో అవసరమని తెలంగాణ స్పోర్ట్స్ ఒలంపిక్స్ జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ ఆక్స్ఫర్డ్ స్కూల్ 26వ యానివర్సరీ సందర్భంగా సరూర్నగర్ ఇండస్ట్రీలో శు క్రవారం స్పోర్ట్స్ ఈవెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ఆక్స్ఫర్డ్ స్కూల్ స్థాపకులు ఫ్రాన్సిస్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, జోసఫ్ రెడ్డి వెనకాల ఉండి స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థులను ప్రోత్సహిస్తూ స్పోర్ట్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి సంవత్సరము స్పోర్ట్స్ ఈవెంట్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా ఆక్స్ఫర్డ్ స్కూల్ లో నిర్వహించటం జరుగుతుందన్నారు.



**ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే**

# ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

**ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**

నిజాంపేట్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరా టం చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద హెచ్చరించారు. ప్రభుత్వ అనుభవ రాహిత్య తీరు తో తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభల నిర్వహణపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నిజాంపేట్ రాజీవ్ గృహ కల్పనందు వార్డు సభ నిర్వహణను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభల, వార్డు సభల నిర్వ హణ పూర్తిగా ప్రజలను అయోమయానికి, గందరగోళానికి గురి చేసే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం వార్డు సభల ద్వారా దర ఖాస్తులను స్వీకరిస్తున్న ప్రభుత్వం ఇంకెన్నిసార్లు దరఖాస్తులు తీసుకుంటుందని, ప్రజలు ఇంకెన్ని సార్లు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ఇప్పుడు ఉన్న జాబితా తుది జాబితానా, అర్హుల జాబితానా, లేక దరఖాస్తు దారుల జాబితానా అనేది స్పష్టత లేదన్నారు. జనవరి 26న అర్హుల జాబితా ప్రకటి స్తామంటున్న ప్రభుత్వం దరఖాస్తులను తీసుకుంటూ ఇంకా అర్హుల జాబితాను తయారు చేయకుండా ప్రజలను గందరగోళానికి గురిచేస్తుందన్నారు.

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ (డిఎంఈ)గా**

# డా.ఏ. నరేంద్రకుమార్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ (డి.ఎం.ఈ.)గా తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డక మొట్ట మొదటిసారిగా పూర్తి స్థాయిలో డి.ఎం.ఈ.గా శుక్రవారం కోఠిలోని డి.ఎం.ఈ. కార్యాలయంలో నూతన డి.ఎం.ఈ.గా డా. ఏ. నరేంద్రకుమార్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు జిల్లాలనుంచి ఆసుపత్రి సూపరింటెండెంట్లు, డి.ఎం.అండ్ హెచ్.ఓ.లు, డి.ఎం.ఈ. కార్యాలయ అధికారులు,వైద్య,ఆరోగ్య శాఖ యూనియన్ నేతలు ప్రత్యేకంగా నూతన డి.ఎం.ఈ. డా. ఏ.నరేంద్రకుమార్‌ను మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత అప్పటి ప్రభుత్వం డి.ఎం.ఈ. పదవిని కేవలం తాత్కలిక పద్ధతిలోనే కొనసాగించింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది తర్వాత ఏట్టకేలకు పూర్తి స్థాయిలో మొట్ట మొదటి సారిగా డి.ఎం.ఈ. పోస్టును భర్తీ చేయడం ఎంతో అభినందనీయమనే చర్చా శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా వైద్య,ఆరోగ్య శాఖలో తీవ్ర చర్చా జరిగింది. ఈ సందర్భంగా వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు,యూనియన్ నేతలు, ప్రజలు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డిగార్కి,రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాగార్కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డా. సర్‌జీవ్ సింగ్ యాదవ్‌సైతం ప్రత్యేకంగా నూతన డి.ఎం.ఈ.గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. ఏ. నరేంద్రకుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## ఎంపి ఈటలను కలిసిన క్రాంతి హిల్స్ కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రాంతి హిల్స్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, కాలనీలోని హెరాల్డ్స్ స్కూల్ ముందు ఉన్న పార్క్ అభివృద్ధితో పాటు పార్క్‌కు కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయించాలని కోరారు. కాలనీలో ఉన్న సీనియర్ సిటిజన్స్ సౌకర్యార్థం సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్ నిర్మించాలని కోరుతు ఎంపికి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపి ఈటెల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాలనీ అధ్యక్షులు బద్దం రాంరెడ్డి తెలిపారు.